RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 31 మార్చ్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:253

## వరి ఒక్కటే కాదు. ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఎక్కడైనా ఉత్పత్తిదారుడే వస్తువు ధరను నిర్ణయిస్తారు. కానీ ఒక రైతు పండించిన పంటకు మాత్రం ఆ అవకాశం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.

సీఎం మాట్లాడుతూ రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు దేశంలో కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర చట్టం తెచ్చింది. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువ. ప్రజల ఆకలిని సొమ్ము చేసుకునే వాళ్ళను నియంత్రించడానికి ఆనాడు కాంగ్రెస్ పకడ్బందీ చట్టం తీసుకొచ్చింది . రూపాయి కిలో బియ్యం పథకం విజయభాస్కర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. కాకపోతే అది అంతగా ప్రజల్లోకి వెళ్లలేదు. ఆ తరువాత ఎన్టీరామారావు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లారు . అది విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లింది. రేషన్ బియ్యం పంపిణీపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. నలభై ఏళ్లుగా ఇదే పథకం కొనసాగుతోంది.. ఆనాటి నుంచి దొడ్డు బియ్యమే ఇస్తూ వచ్చారు. దొడ్డు బియ్యం తినేవారు లేక ఆ బియ్యాన్ని సన్ననియ్యంగా మార్చే మాఫియా పెరిగిపోయింది.

దొడ్డు బియ్యం ఇవ్వడం ప్రభుత్వానికి ఖర్చు తప్ప, పేదలకు ఉపయోగపడటం లేదని గ్రహించాం. అందుకే పేదలకు తినగలిగే సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించి సన్నబియ్యం పథకం ప్రారంభించాం. ఇందుకోసం రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించి సన్నవడ్లు పండించాలని ప్రోత్సహించాం. 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. భవిష్యత్ లో ఇది 90 శాతం కూడా కావచ్చు. అడిగిన ప్రతి వారికి రేషన్ కార్డు అందించామని అన్నారు.

రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. పౌరసరఫరాల మంత్రి, శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతోనే ఇది సాధ్యమైంది. నేటితో సన్నబియ్యం పంపిణీకి ఏడాది పూర్తయింది. మా నెక్స్ట్ టార్గెట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించడం. అందుకే వరి ఒక్కటే కాదు. ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నాం. వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

## తెలంగాణలో పేదలకు సన్న బియ్యం1 సం,పూర్తి

### ముఖ్యమంత్రితో కలిసి భోజనం చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 30(ప్రజాబలం)**

**వికారాబాద్ జిల్లా:**తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా శాసనసభ భవనంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి భోజనం చేసిన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రులతో కలిసి భోజనం చేసి సంతోషం వ్యక్తపరిచారు

## మంత్రి భూకబ్జాలను అడ్డుకుంటాం

### వట్టినాగులపల్లి బాధితులకు అండగా బీఆర్ఎస్ కేటీఆర్



హైదరాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఆదివారం అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేసిన నేపథ్యంలో.. కేటీఆర్ నివాసంలో ఎమ్మెల్యేలతో కేటీఆర్, హరీష్ రావు భేటి అయ్యారు. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు పొంగులేటి హర్షా రెడ్డి వట్టినాగులపల్లిలో చేస్తున్న భూ కబ్జాలపై, భూ నిర్వాసితులకు అండగా నిలిచిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల బృందం బాధితులు సతీష్ షా కుటుంబంతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ 1960 నుంచే ఇక్కడ సతీష్ షా కుటుంబానికి భూమి ఉంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా వారి పేరుమీదనే ఆ భూమి ఉంది. గత 60 సంవత్సరాలుగా ఈ భూమిలో వారు నివసిస్తున్నారు. వట్టినాగులపల్లి గ్రామం అభివృద్ధి చెందిన తర్వాత ఇక్కడ భూముల విలువలు భారీగా పెరిగాయి. సతీష్ షా కుటుంబానికి చెందిన ఈ భూమి సుమారు ?1400 కోట్ల విలువ కలిగి ఉండగా, దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నుపడింది. మంత్రి పొంగులేటి, ఆయన కుమారుడు హర్షా రెడ్డి కలిసి స్వయంగా సతీష్ షా ఇంటికి వెళ్లి, భూమిని డెవలప్మెంట్కు ఇవ్వకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని బెదిరించారు. అయితే సతీష్ షా కుటుంబం భూమిని డెవలప్మెంట్కు ఇవ్వడానికి గానీ, అమ్మడానికి గానీ సిద్ధంగా లేమని స్పష్టంగా తెలిపింది. ఆ తర్వాత మంత్రి పొంగులేటి అరాచకాలకు తెరలేపారు. తన రెవెన్యూ శాఖలోని శ్రీనివాసులు అనే అధికారి ద్వారా, ?100 కోట్ల లంచం కేసులో పట్టుబడిన ఏడీ (ంఆ) తో దొంగ సర్వే చేయించి బాధితులను తీవ్రంగా వేధింపులకు గురిచేశారు. భూమిని ఇవ్వకపోతే, రెవెన్యూ సర్వే పేరుతో 27 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని బెదిరించారు. దీనికి లొంగకపోవడంతో హర్షా రెడ్డి, ఆయనకు చెందిన రాఘవ కన్స్ట్రక్షన్స్ గుండాలతో కలిసి, నంబర్ ప్లేట్లు లేని జేసీబీలతో వచ్చి బాధితులు నిర్మించుకున్న గోశాలను కూల్చివేశారు. దాదాపు కిలోమీటర్ మేర ఉన్న కాంపౌండ్ వాల్ను కూడా ధ్వంసం చేసి, బాధితులను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటన విషయం తెలుసుకుని అక్కడికి వచ్చిన సతీష్ షా, పల్లవి షా కుటుంబ సభ్యులను అక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించి, రాత్రంతా నిలబెట్టారని ఆరోపించారు.

ఈ ఘటనపై పోలీసుల వద్ద ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రపతి పతకం అందుకున్న నిజాయితీ గల పోలీస్ అధికారి హబీబుల్లాను బదిలీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి మధ్య ఉన్న వ్యాపార అనుబంధాన్ని అడ్డుపెట్టుకుని ఈ దురాగతాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్లో ఉన్న 20 లక్షల ఎకరాల భూమిని కోటి ఎకరాలకు పెంచి, నిషిద్ధ జాబితా పేరుతో ప్రజలను బెదిరిస్తూ 50 శాతం భూమి వాటా డిమాండ్ చేస్తోంది. ఇలాంటి అన్యాయాలకు గురైన బాధితులు ఎవరైనా ఉంటే తెలంగాణ భవన్కు వచ్చి వివరాలు ఇవ్వాలని, వారికి పార్టీ పరంగా మరియు న్యాయపరంగా అండగా ఉంటామని తెలిపారు. అక్రమంగా క్రషర్లు ఏర్పాటు చేసి మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ను ప్రశ్నించిన మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర గవర్నర్ను కలుస్తున్నామని, త్వరలో మరిన్ని కుంభకోణాలను బయటపెడతామని తెలిపారు.

## సన్న బియ్యం ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి దే ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఆ క్రెడిట్ ఆయనకే దక్కుతుంది ఏటా 14,560 కోట్లు సన్న బియ్యం కోసం ఖర్చు చేస్తున్నాంసన్న బియ్యంతో పేదలకు కడుపునిండా భోజనం పెట్టి ఆలోచన చేస్తున్నాం ప్రభుత్వానికి ఎంత భారమైన పేదలకు మేలు చేయాలని ఆలోచన జనం తినే ఆహారమే అందించాలనేది మా ఆలోచన 86% జనాభా కు సన్న బియ్యం అందుతున్నాయి సోనియా గాంధీ తెచ్చిన ఫుడ్ సెక్యూరిటీ బిల్లుకు తెలంగాణలో న్యాయం జరుగుతుంది ఇప్పటివరకు మా ప్రభుత్వం రైతుల ఖాతాలోకి 40,000 కోట్లు వేశాం ధాన్యంకొండ 48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు ఇస్తున్నాం ఇప్పటివరకు మూడు కోట్ల 39 లక్షల మంది సన్నబియ్యం లబ్ధిదారులున్నారు అడిగిన అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నాం

## బ్లాక్ మెయిల్ బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి కేటీఆర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** లోక్ భవన్ తెలంగాణ గవర్నర్ తో బిఆర్ఎస్ శాసనసభ పక్షం భేటీ అయింది. రాఘవ కన్స్ట్రక్షన్ పై పిర్యాదు చేసింది.



లోక్ భవన్ బయట బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పరిపాలన పై గవర్నర్ కు పిర్యాదు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి రాఘవ కన్స్ట్రక్షన్ పై గవర్నర్ కు పిర్యాదు చేశాము. హిమాయత్ సాగర్ పరిధిలో నిబంధనలు, ఓఆర్ఆర్ పరిధిలో నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ మైనింగ్ చేస్తున్నారు. ఎటువంటి పర్మిషన్ లేకుండా వందల కోట్ల ప్రజా సంపద కొల్లగొడుతున్న వివరాలు గవర్నర్ కు పిర్యాదు చేశామని అన్నారు.

ఇదే విషయం పై మా ఉప నాయకుడు హరీష్ రావు అసెంబ్లీలో లేవనెత్తితై ఎదురుదాడి చేశారు. అక్రమ మైనింగ్ పై సిబి సిఐడి విచారణ చేయిస్తాం అని సీఎం అంటున్నారు. మేము హౌస్ కమిటీ వెయ్యాలని డిమాండ్ చేశాము. హౌస్ కమిటీలకు విలువ లేదని మంత్రి శ్రీధర్ బాబు అనడం విడ్డూరం. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ హౌస్ కమిటీకి అనేక సార్లు డిమాండ్ చేశారు. ఇక్కడేమో హౌస్ కమిటీలకు విలువ లేదని ప్రభుత్వం అనడం ఎంత వరకు సబబు. సిబి సిఐడి రాష్ట్ర ప్రభుత్వంలో ఒక విభాగం , మంత్రి పై విచారణ నిష్పక్షపాతంగా జరగదు. మంత్రి వర్గం నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ భర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేశాము. ఇదే విషయం పై ఈరోజు మండలిలో మా ఎమ్మెల్సీలు నిలదీస్తే వారిని సస్పెండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారితే, రక్షకులే భక్షకులు అయితే ఎలా ప్రజలకు ఎవరు దిక్కు. హై కోర్టు జడ్జితో విచారణ చేయించమని గవర్నర్ కు చెప్పాం ఎమర్జెన్సీ ఇందిరమ్మ పాలన తెలంగాణలో కనిపిస్తుంది. తెలంగాణలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నడుస్తుంది. ప్రజా సంపద దోపిడీ అడ్డుకోవాలని గవర్నర్ కు వివరించాం. ప్రజా దోపిడిని ప్రజా క్షేత్రంలోనే ఎండగడుతాం. రాష్ట్రంలో ఇలాంటి అక్రమాలు అనేకం జరుగుతున్నాయి. బ్లాక్ మెయిల్ బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి. రైట్ టూ ఇన్ఫర్మేషన్ ను , రూట్ టూ ఇన్ కమ్ గా రేవంత్ రెడ్డి మార్చుకున్నాడు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు రేవంత్ రెడ్డికి తెలిసినంతగా ఈ దేశంలో ఎవరికి తెలియదు. 14 అంశాల పై విచారణ చెయ్యండి అని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశామని వెల్లడించారు.

## రాహుల్ గాంధీ ఆకాంక్ష ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది మహేష్ కుమార్ గౌడ్



పెద్దల సభ లో పేపర్లు చించి చైర్మన్ పై వేయడం మంచి పరిణామం కాదు. Cb cid విచారణ చేస్తున్నాము కదా..కేసీఆర్ కుటుంబ సభ్యులు అందరూ ఇసుక దోపిడీ చేశారు. గిగ్ వర్కర్ మంచి పాలసీ..ఉద్యమకారులను ఆదుకుంటాము..కౌశిక్ రెడ్డి ప్రవర్తన దారుణంగా ఉంది..కేటీఆర్ దృష్టి లో పడాలని కౌశిక్ రెడ్డి చూస్తున్నారు..సన్నబియ్యం అన్నం బాగుంది.మోడీ దేశ వ్యాప్తంగా సన్న బియ్యం ఇవ్వడం లేదు మేము మాత్రమే సన్న బియ్యం ఇస్తున్నాము..

ప్రజాబలం

31 మార్చ్ 2026 మంగళవారం

# నామమాత్రంగా కమ్యూనిస్ట్ పార్టీలు

భారత రాజకీయ చరిత్రలో ఒకప్పుడు శక్తివంతమైన శక్తిగా, పేద ప్రజల గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు నామమాత్రంగా మిగిలాయి. ప్రజల తరఫు, కార్మికుల తరఫున ఎన్నో పోరాటాలుచేసి, హక్కుతు సాధించిన కమ్యూనిస్టులను ఇప్పుడు పట్టించుకునేవారు తగ్గిపోతున్నారు. ఉద్యమాల వరకు మాత్రమే వాటిని ఆదరిస్తున్నారు. ప్రజా ప్రదినిధులుగా చట్ట సభలకు మాత్రం పంపడం లేదు. ఇందుకు కారణం వారు అనుసరిస్తున్న బూర్జువా విధానాలే. తాజాగా సీపీఎం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ? మార్క్సిస్ట్) నేత ప్రకాశ్ కారత్ విజయవాడలో చేసినవ్యాఖ్యలు ఈ పార్టీల పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రధాని మోదీ విదేశాంగ విధానంపై, ముఖ్యంగా పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కానీ ఈ విమర్శలు వాస్తవ భౌగోళిక రాజకీయాలకు దూరంగా, ఆదర్శవాదపు కోణంలోనే ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రధాని మోదీ అమెరికాకు సాగిలపడ్డారని కారత్ ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను భారత్ ఖండించకపోవడాన్ని ఆక్షేపించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను ఖండించకపోవడంపై విమర్శలు చేశారు. పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిని 'దారుణం'గా ఉందని అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు వినడానికి భావోద్వేగపూరితంగా అనిపించినా, వాస్తవ భౌగోళిక రాజకీయాల దృష్ట్యా ఇవి అప్రాయోగికం. భారత్ ప్రస్తుతం బహుళ ధ్రువాల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది. ఇరాన్‌తో మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం దేశ జాతీయ ప్రయోజనాలకు కీలకం.రష్యాతో భారత్ స్నేహంపై ఇప్పటికే అమెరికా అసంతృప్తిగా ఉంది. టారిఫ్‌లు, ఆర్థిక ఒత్తిళ్లు విధిస్తోంది. ఇరాన్ దాడులను ఖండిస్తే అమెరికా మరింత ఆగ్రహించి, పాకిస్తాన్‌ను చేరదీసే ప్రమాదం ఉంది. ఇక ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇజ్రాయెల్ భారత్‌కు ఆయుధ సాయం అందించింది. ఇరు దేశాల మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో గాఢమైన సహకారం ఉంది. ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తే ఈ సత్సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.ఇరాన్‌తో భారత్‌కు చమురు సరఫరా, చాబహార్ ఓడరేవు వంటి వ్యూహాత్మక అవసరాలు ఉన్నాయి. కానీ కశ్మీర్ అంశంలో ఇరాన్ పాకిస్తాన్‌కు మొగ్గుచూపడం గమనార్హం. కశ్మీరీలు ఇరాన్ ప్రజలకు విరాళాలు పంపించగా, ఇరాన్ కశ్మీర్‌ను, భారత్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ట్వీట్ చేసింది. దీనికి పాకిస్తాన్ అభ్యంతరం చెప్పగానే ఆ ట్వీట్‌ను తొలగించింది.

ఇది ఇరాన్ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తుంది.రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఒకప్పుడు బలంగా ఉండేవి. ఈశాన్య రాష్ట్రాలు, కేరళలో అధికారంలో ఉండేవి. కానీ కాలానుగుణంగా మారకపోవడం, పాత విధానాలనే అవలంబిస్తుండడంతో కమ్యూనిస్టులకు ఆదరణ తగ్గుతోంది. 2004లో సీపీఎంకు 40కిపైగా ఎంపీలు ఉన్నారు. నాడు యూపీఏ ప్రభుత్వం సీపీఎం మద్దతుతోనే ఏర్పడింది. కానీ 2014 నాటికి 9 సీట్లకు పడిపోయింది. 2019లో కేవలం 3 సీట్లు గెలిచింది. 2024లో 4 స్థానాల్లో విజయం సాధించింది.కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికీ 20వ శతాబ్దపు ఆదర్శాలతోనే బతికున్నాయి. మారుతున్న భౌగోళిక రాజకీయాలను, వ్యూహాత్మక అవసరాలను అర్థం చేసుకోలేకపోతున్నాయి. ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం, భారత ఆర్థిక వ్యవస్థ మార్పులకు అనుగుణంగా తమ సిద్ధాంతాలను మార్చుకోలేదు. దేశ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించే సామర్థ్యం కమ్యూనిస్టులకు ఉంది. కానీ వారు ఎప్పుడూ ప్రతిపక్ష పాత్రకే పరిమితమయ్యారు. విమర్శలు చేయడం తప్ప, పరిష్కారాలు సూచించడంలో విఫలమయ్యారు. 'నేలవిడచి సాము చేయడం' వల్ల ప్రజాదరణ కోల్పోయారు. సీపీఎం, సీపీఐల మధ్య మాత్రమే కాకుండా, పార్టీల లోపల కూడా తీవ్ర విభేదాలు ఉన్నాయి.ఒకప్పుడు కార్మికులు, రైతాంగం మధ్య బలమైన పునాది ఉన్న కమ్యూనిస్టు పార్టీలు, ఇప్పుడు ఆ వర్గాల నుంచి కూడా దూరమయ్యాయి. ట్రేడ్ యూనియన్ ఉద్యమాలు, రైతు పోరాటాల్లో పార్టీల పాత్ర క్షీణించింది. భారత్ కమ్యూనిస్టు విధానాలను అనుసరిస్తే చాలా దేశాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

# దేశ వికాసంలో రాజస్థాన్ ప్రజల పాత్ర ఎనలేనిది: రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా











హైదరాబాద్, 30 మార్చి 2026: దేశ వికాసంలో రాజస్థాన్ ప్రజల పాత్ర ఎనలేనిదని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.సోమవారం లోక్ భవన్ లో ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ లో భాగంగా రాజస్థాన్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో హైదరాబాద్ లో ఉంటున్న రాజస్థాన్ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణితో పాటుగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ... దేశంలో సంస్కృతి, సాంప్రదాయాల పరంగా రాజస్థాన్ కు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.భగవాన్ శ్రీ రాముడు, జన్మభూమి స్వర్గం కంటే మిన్న అని చెప్పారని.. వారి స్ఫూర్తితోనే రాజస్థాన్ ప్రజలు దేశ అభివృద్ధి, సాంస్కృతిక వికాసంకు గొప్ప సేవ చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు.గవర్నర్ సందేశం అనంతరం ఏర్పాటు చేసిన రాజస్థాన్ సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను కట్టిపడేశాయి.కార్యక్రమంలో గవర్నర్ గారి సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణాచారి, ఇతర లోక్ భవన్ ఉన్నతాధికారులు, రాజస్థాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళాకారులకు గుర్తింపు కార్డుల జారి పట్ల హర్ష వ్యక్తం చేసిన రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి,



**.ప్రజాబలం దినపత్రిక, (వేములవాడ మార్చి -30),**కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ వెబ్ సైట్ ను రూపొందించడం ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డు అందజేయడం అనేది చాలా సంతోషకరమైన విషయంగా సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పౌర సంబంధాల అధికారి జి. లక్ష్మణ్ కుమార్ డిపిఆర్ఓ ను రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి ప్రపంచ రంగస్థలం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు వేములవాడ రాజన్న ప్రసాదంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు కళాకారులకు గుర్తింపు కార్డు జారీ చేసే దిశగా భాషా సాంస్కృతిక శాఖ వెబ్సైట్ను రూపొందించడం ద్వారా ప్రతి ఒక్క కళాకారుడు తెలంగాణ వ్యాప్తంగా అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# గురుకుల పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థులను సత్కరించిన కౌన్సిలర్ మధు





**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -30** వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గురుకులాలో పరీక్ష రాసి సీటు సాధించినందుకు కౌన్సిలర్ తూమ్ మధు వారిని సత్కరించి సన్మానించారు. అలాగే ఉగాది పురస్కారం అవార్డును ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ కి ఉగాది పురస్కార అవార్డు వచ్చినందుకు సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తొలి దశ నుండి గమ్యాన్ని చేరేవరకు మంచి మార్గం గుండా భావితరాలకు ఆదర్శంగా నిలవాలని గురుకులాల్లో సీటు సాధించిన విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలు చేరారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, లిక్కిడి మంజుల, మోడ్ ఆఫీసర్ పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఆటో డ్రైవర్స్ పై దాడి.

రాజేంద్రనగర్ శివరాంపల్లీ వద్ద జిల్లాలకు సంబంధించిన ఆటోస్ నడపొద్దు అంటూ డ్రైవర్ల పైదాడి జరిగింది. హైదరాబాద్ ఆటో డ్రైవర్స్ అర్ధరాత్రి ధర్నాకు దిగారు. హైదరాబాద్ నగరంలో జిల్లాలకు సంబంధించిన ఆటోస్ తిరుగుతున్నాయంటూ ఆందోళన చేసారు. జిల్లాలకు సంబంధించిన ఆటోస్ ను అడ్డగించి...... అద్దాలు పగలగొట్టి డ్రైవర్ పై హైదరాబాద్ యూనియన్ నాయకులు దాడి చేసారు.బాధితులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. యూనియన్ నాయకుల దాడి లో ఐదు మంది తీవ్రంగా గాయపడ్డారు. దాడి చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ ఐదు మంది ఆటో డ్రైవర్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పండి

## విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 30:**99 రోజుల ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం హోలీ ట్రినిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కాలేజ్, భోగారం, కీసర లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉ.లింగయ్య, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ (ఎఖా) పాల్గొని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు మరియు ప్రత్యామ్నాయ మార్గాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సుమారు 60 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు మరియు కొంతమంది విద్యార్థులు ప్రసంగించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీరు, శ్రీ బి రాజేందర్, శ్రీ జి. లింగయ్య (ఎఖా), పాల్గొన్నారు.



# ఏకలవ్య మోడల్ స్కూల్ లో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ. మెనూ కచ్చితంగా పాటించాలి. కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట, మార్చి - 30(ప్రజాబలం ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు, తరగతి, వసతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవు తుండగా, కలెక్టర్ వారితో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# వేదక్ గణితం పుస్తకావిష్కరణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలో ద్వారక ప్రాథమిక పాఠశాలలో వేదక్ గణితం పుస్తకావిష్కరణ జరిగింది.ఈ వేదక్ గణితంబుక్ ను ఈ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నీరటీ సురేష్ (వ్రాయధము)తయారు చేయాడం జరిగింది.సోమవారం రోజున నీరటీ సురేష్ తయారు చేసిన పుస్తకంలో మండల విద్యాధికారి రాజు ఆవిష్కరించారు. వీరితో పాటు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చిన్న నరసయ్య ద్వారక గ్రామ సర్పంచ్ సత్యనారాయణ సెక్రటరీ సతీష్ సిఆర్పి సురేందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంఇఓ మంత్రి రాజు మాట్లాడుతూ... పురాతన భారతీయ గణిత పద్ధతుల ద్వార విద్యార్థు. తక్కువ సమయంలో ఖచ్చితత్వము తో లెక్కలు చేయాడం నేర్చుకుంటరాని,ఈ పద్దతుల వల్ల విద్యార్థుల్లో గణితంపట్ల ఉన్నా భయాన్నీ పోగోట్టి వారిలో ఏకాగ్రతను సృజనాత్మక కథను పెంచుతాయీ అని అన్నారు.జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ద్వారక ప్రధాన ఉపాధ్యాయుడు చిన్న నర్సయ్య మాట్లాడుతూ... నేటి ప్రపంచంలో విద్యార్థులు గణితం వేగం ఖచ్చితత్త్వమ్ కలిగి ఉండం చల అవసరమ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెన్షన్ పెంచాలని కోల్ పెన్షనర్స్

## ధర్నాకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సంగిభావంగా మద్దతుగా ధర్నా.

## మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద సింగరేణి విశ్రాంత ఉద్యోగుల భారీ నిరసన ప్రదర్శన

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కోల్ ఇండియా లోని బొగ్గు పెన్షన్లకు పెన్షన్ పెంపుదల చేయాలనే డిమాండ్ తో న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద కోల్ పెన్షనర్లు చేస్తున్న ధర్నాకు మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం.ఢిల్లీ లో వారు చేస్తున్న ధర్నా కు సంఘీభావం తెలుపుతూ మద్దతుగా సోమవారం రోజున నల్ల బ్యాడ్జ్ లు ధరించి ప్లే కార్డ్స్ చేత పూని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...1998 సంవత్సరం లో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రతి మూడు సవత్సరాలకు ఒకసారి మార్కెట్ లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని అగ్రిమెంట్ ఉన్న గత 28 సంవత్సరాల నుండి ఒక శాతం పెన్షన్ పెంచకపోవడం పట్ల తీవ్రంగా ఖండించారు. కరువు భత్యం తో కూడిన 50% శాతం కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ గా 15,000 వేలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. 1998 పెన్షన్ ఒప్పందం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ స్కీం సవరించి పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసినారు.అదే విధంగా అఖఓఖీా హెల్త్ కార్డు కు సంబంధించి 8 లక్షలకు బదులు 25 లక్షలు వైద్య సౌకర్యాలు కలిపించాలని డిమాండ్ చేసినారు. 2017 జనవరి నుండే పెరిగిన గ్రాట్యుటీ సీలింగ్ 20 లక్షలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని కోరినారు. గోల్డెన్ అండ్ షేక్ హ్యాండ్ పెట్టుకున్న ఉద్యోగులకు ప్రభుత్వాలు ఉచితంగా ఇచ్చే ఆసరా పెన్షన్ కన్నా అతి తక్కువ 350-1000 రూపాయిల పెన్షన్ పొందుతున్న వారు వేలాది మంది ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వాలు,కోల్ ఇండియా యాజమాన్యం గుర్తించాలని పేర్కొన్నారు. అదే విధంగా అతి తక్కువ పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం ఆసరా పెన్షన్లు చెల్లించాలని,ఇల్లు లేని విశ్రాంత ఉద్యోగులకు డబల్ బెడ్ రూమ్





ఇవ్వాలని,అరుహులైన వారికి తెల్ల రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదే విధంగా సింగరేణి లో మారుపేర్లను మార్చాలని,నూతన అండర్గ్రౌండ్ బొగ్గు బావులను ప్రారంభించాలని,సింగరేణి లో మెడికల్ బోర్డు ను వెంటనే ప్రారంభించాలని,ఏరియా హాస్పిటల్ లో గతంలో మాదిరిగానే ఇన్ పేషెంట్ లకు ఉచితంగా వైద్య సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధులైన సింగరేణి పెన్షనర్స్ మంచిర్యాల శ్రీరాంపూర్ మందమర్రి రామకృష్ణపూరి బెల్లంపల్లి ప్రాంతాల నుంచి వయోభారాన్ని లెక్కచేయకుండా పెన్షన్ పెంపుదాల కోసం అదేవిధంగా మిగతా సమస్యల పరిష్కారం కోసం అధిక సంఖ్యలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.వయోభారం తో పాటు వృద్యాప్యం లో వచ్చే రోగాలకు వైద్య ఖర్చులు,మార్కెట్ లో పెరిగే ధరల వలన కనీస ప్రాథమిక అవసరాలకు కూడా మాకు వచ్చే పెన్షన్ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచినారు. ద్రవ్యోల్మానం 300 శాతం గణనీయంగా పెరిగినను కరువు భత్యం లేని పెన్షన్ సరిపోక దారిద్యం లోకి త్రోసి వేయడం వలన గౌరవప్రదమైన జీవితాలను గడుపుట కష్టపరంగా ఉందని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, ఉపాధ్యక్షుడు పానగంటి పోషం , సలహాదారుడు మహేందర్ రాజు , మందమర్రి ఏరియా నాయకులు రామ్ రావేందర్,ఆడెపు రాజేశం , రేణికుంట కొమురయ్య,బి రాజన్న,శ్రీరాంపూర్ నాయకుడు బింగి రాజేశం,గజెల్లి సుదర్శన్ , మేకల రమేష్,బెల్లంపల్లి నాయకుడు శ్రీనివాస్ , రామకృష్ణాపూర్ ఏరియా నాయకుడు కాలువల నర్సయ్య, కార్యదర్శి అడిచర్ల రాజేశం,కేంద్ర కమిటీ నాయకులు రమేష్ మాజీ ఎస్,పిసీ మురహరి,నిచ్చకోళ్ల అంజన్న,పోతరాజుల చంద్రయ్య , రాంబాబు,గోపతి లక్ష్మణ్, సర్వేశ్వర చారి,దేవులపల్లి రామస్వామి,రాజన్న గౌ డ్ , బీ ం సేసన్ , ఎ ా న ు వ ా ం డ్ల బుచ్చయ్య,విఘ్నేష్,రాజ్ మొహమ్మద్,చుక్క నారాయణ,కె దేవయ్య,ఎంఎస్ అలీ భేగ్, మంచాల రామయ్య,గుజ్జ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషిజిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30** :జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 2026-27 సంవత్సరానికి గాను పార్ట్ 1 కొరకు 1 కోటి 6 లక్షల 96 వేల 992 రూపాయల బడ్జెట్ అంచనా రూపొందించడం జరిగిందని, పార్ట్ 2 కొరకు 1 కోటి 66 లక్షల 13 వేల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలకు ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్ మ్యాచింగ్, నాన్ మ్యాచింగ్ పథకం నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలు సమకూర్చడం జరుగుతుందని, వేసవి అయినందున గ్రంథాలయాలలో ఎ.సి.,కూలర్లు,వాటర్ మోటార్,గ్యాస్,సి సి కెమెరాలు ఏర్పాటు,పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు, గ్రామ పంచాయతీలలో గ్రంథాలయ పన్ను చెల్లింపులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేక వసతుల కల్పన,కావలసిన పుస్తకాలు, కంప్యూటర్,హెడ్ ఫోన్ లు స్పీకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కేంద్ర గ్రంథాలయం,శాఖా గ్రంధాలయాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మజిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య,జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాజకీయాల్లో స్పష్టమైన మార్పు

తిరువనంతపురం కేరళ రాజకీయాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాలక్కాడ్లో జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఈ కృషి వల్ల రాష్ట్రంలో రాజకీయ మార్పు స్పష్టంగా తెలుస్తుందని చెప్పారు. భవిష్యత్తులో బీజేపీ కేరళలో మరింత బలపడుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# నూతన 7 ధాబా మరియు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి







**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు కొప్పుల భద్రయ్య నగర్ నందు షేక్ జహీద్ నూతనంగా స్థాపించిన 7 దాబా మరియు ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ అనిత వైస్ చేర్మెన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్లు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెతిక సంఘం నూతన కార్యనిర్వాహక వర్గం ఎన్నికలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెటిపేట మున్సిపాలిటీలోని ఓ ప్రవేట్ పంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగగా లక్షెటిపేట మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా గోప అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్షెట్టిపేట మండల అధ్యక్షుడిగా ఎంబడి రమేష్,ప్రధాన కార్యదర్శిగా తోట సాగర్,గౌరవ అధ్యక్షుడిగా కారుకూరి సత్యం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ... పెరిక కులస్తులు సంఘం బలోపేతానికి పాటుపడాలని,అన్ని రంగాలలో ముందుండి ఐక్యత చాటాలని అన్నారు. పెరిక కులంలో వెనుకబడిన వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కుల సంఘం పేరును తీసుకురావాలన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి పురగిరి క్షత్రియ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు బోడ్డు శంకర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ చుంచు రాజ్ కిరణ్, లక్షెటిపేట కౌన్సిలర్ పెట్టెం తిరుపతి, బుద్ధి సిద్ధార్థ,సూరం చంద్రమౌళి, సర్పంచులు నల్లమల రాజు,నల్ల పోచమల్లు,దుమ్మని సత్తన్న,మండే సత్తయ్య,పింగిలి రమేష్,వెళ్తపు సుధాకర్,మీసా శ్రీనివాస్,అంకతి శ్రీనివాస్,తిప్పని చంద్రమౌళి,అంకతి కిషన్,గొల్ల కాంతన్న,బొప్పు సుమన్, అంకతి తిరుపతి,మూటపకుల శ్రీనివాస్, ఇంకా చూడండి ఎవరైనా మర్చిపోయిన నన్ను పెరికకుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు నెలరోజుల ఉచిత ఇంటర్న్‌షిప్ - ప్రిన్సిపల్ డాక్టర్ గీతాంజలి



ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ ః కామర్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. గీతాంజలి తెలిపారు. విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలు, వ్యక్తిత్వ వికాసం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఇంటర్న్‌షిప్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, కృత్రిమ మేధస్సు ఏ.ఐ. సహాయంతో ఎమ్మెస్ ఆఫీస్ బేసిక్స్, వ్యక్తిత్వ వికాసం, అలాగే తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలు మరియు సాహిత్యంపై శిక్షణ అందించబడుతుంది. ఇంటర్మీడియట్ తాజాగా లేదా గత సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి అర్హులు. శిక్షణా కార్యక్రమం ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ ః కామర్స్), శ్రీపురం రోడ్‌లో నిర్వహించబడుతుంది. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ముందస్తుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు సిద్ధమవడంతో పాటు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని ప్రిన్సిపాల్ గీతాంజలి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6302057411, 81792 26268 నంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

## పెద్ద చింతరేవుల ఆంజనేయ దేవాలయ హుండీ ఆదాయం 10 లక్షల 73 వేల 245 రూపాయలు...



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కవిత తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో భీంపురం గ్రామ సర్పంచ్ రఘు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు,యువకులు, ధరూర్ పోలీస్ వారి సమక్షంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఉండే లెక్కించారు. 9,65,470 రూపాయలు నగదు, 1,07,775 రూపాయలు చిల్లర నాణేల రూపంలో స్వామివారి హుండీ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో బంగారు, వెండి వస్తువులు రాలేదని తెలిపారు. ఆలయ చైర్మన్ గిరి రావు, ఆలయ అర్చకులు భీమ్ సేన చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్ పార్క్ ఫ్లైఓవర్ పనులపై క్షేత్రస్థాయిలో కమిషనర్ సమీక్ష? పనుల్లో మరింత వేగం పెంచాలి : ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశం



హైదరాబాద్, మార్చి 30, 2026:బంజారాహిల్స్ రోడ్ నెం.2లోని పార్క్ హయత్ హోటల్ వద్ద జరుగుతున్న కేబీఆర్ పార్క్ ప్యాకేజ్ ఫ్లైఓవర్ పనులను కమిషనర్ ఆర్ వి కర్ణన్, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో కలిసి సోమవారం పరిశీలించారు. మొత్తం 6 పియర్ ఫౌండేషన్‌ల తవ్వకాలు పూర్తయ్యాయని, అందులో 3 పియర్‌లకు పీసీసీ బెడ్ పనులు పూర్తయ్యాయని అధికారులు కమిషనర్ కు తెలిపారు. రాఫ్ట్ ఫౌండేషన్‌ల కోసం స్టీల్ ఫ్యాబ్రికేషన్ పనులు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు సాగుతున్న తీరుపట్ల కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో మరింత వేగం పెంచేందుకు ఎంఈఐఎల్ (మెగా) సంస్థ అదనంగా మెషిన్ , మ్యాన్ పవర్ ను సమకూర్చుకోవాలని కమిషనర్ ఆదేశించారు. క్షేత్ర తనిఖీలో కమిషనర్ వెంట ఈఈ (ప్రాజెక్ట్స్), డీఈఈ, ఏఈఈ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి అఖిలపక్ష నాయకులు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట ను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అఖిల పక్ష సమావేశాన్ని సోమవారం స్థానిక విశ్రాంతి భవన ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి లక్షెట్టిపేట,దండేపల్లి,జన్నారం, హాజీపూర్ మండలాల నుండి వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు,ప్రముఖులు,మండల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...లక్షెట్టిపేట ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నియోజకవర్గం అత్యవసరమని,ప్రాంతీయ సమస్యలు పరిష్కారం కావాలంటే కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేయాలని వారు అభిప్రాయపడ్డారు. అన్ని మండలాల ప్రతినిధులు కలిసి ఈ అంశంపై చర్చించి,లక్షెట్టిపేటను కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధంగా ఏప్రిల్ 14న నియోజకవర్గ సాధన సమితి ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమితి ద్వారా లక్షెట్టిపేట నియోజకవర్గ సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలపరచాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన నాయకులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 205 దరఖాస్తుల రాక. స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్. పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి ? 30 (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజావాణిలో అర్జీలు కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించి.. పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 205 అర్జీలు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేశారు. రెవెన్యూ శాఖకు 82, గృహ నిర్మాణ శాఖకు 35, డీఆర్డీఓకు ? 30, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 9, ఉపాధి కల్పన అధికారికి -8, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి ? 4, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారికి మూడు చొప్పున, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, సెస్ ఎండీకి రెండు చొప్పున, చేనేత అండ్ జౌళి శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, బీసీ సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారి, అటవీ శాఖాధికారి, మైనింగ్ అధికారి, జిల్లా ఎక్సైజు అధికారి, యువజన అండ్ స్పోర్ట్స్ అధికారి, ఈడీఎం, జీజీహెచ్ సిరిసిల్ల, సబ్ రిజిస్టార్ సిరిసిల్ల, మెప్మా కార్యాలయానికి ఒకటి చొప్పున రాగా.. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ

ఇచ్ఛాపురం యాంకర్ :ఆదివాసీ యువకునిపై ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాలం.అశోక్ బాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోని బహిరంగ క్షమాపణలు కోరారు. ఎస్టి కులంలో బెంతోరియా సామాజిక వర్గాన్ని చేరుస్తున్నారని వారిని ఎస్టిలుగా పరిగనించవద్దని ఎస్టి వర్గాలు అశోక్ బాబును కలవడానికి వచ్చినప్పుడు ఎస్టి యువకుడు భగవాన్ తనను ఉద్దేశించి అసెంబ్లీలో మాట్లాడానికి నువ్వెవరు! అని ప్రశ్నించటంతో తాను ఆవేశంలో ఆ వ్యాఖ్యలు అతనిపై చేసానే కానీ ఆ సామజికవర్గాన్ని ఉద్దేశించి కాదని అన్నారు. 26వ తారీఖున జరిగిన మొత్తం సంభాషణ వార్తలు వేస్తే బాగున్నని కానీ కొంతమంది ఆ విజువల్స్ ను ఎడిటింగ్ చేసి తాను తప్పుమాట్లాడినట్లు చూపించటం తగదని ఆవేదన వ్యక్తం చేసారు. ఆ రోజు ఆ యువకుడు తరుపున ఆ సామజికవర్గం తనకు క్షమాపణ చెప్పారని అది ప్రజలకు తెలిసేలా చేసుంటే విషయం తారస్థాయికి చేరేది కాదని అన్నారు. వైసీపీ హయాంలో బెంతోరియా కులానికి చేసింది ఏమి లేకపోయిన తన వ్యాఖ్యలను సామజిక మాధ్యమాల్లో పెట్టి తనను బయపెట్టాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని ఇటువంటి తాటాకు చప్పుల్లకు భయపడేది లేదని హెచ్చరించారు. తన వ్యాఖ్యలు వలన ఎవరి మనోభావాలు దెబ్బతిన్న తాను బహిరంగ క్షమాపణలు చెబుతున్నానని తెలిపారు.

# అడవిలో మావోయిస్టులతో కలిసి భోజనం చేసిన ఎస్సై



రాయ్ పూర్ ఛత్తీస్గఢ్లోని కాంకేర్ జిల్లాలో ఆదివారం, ముగ్గురు మావోయిస్టులు లొంగిపోవడానికి వస్తున్నారనే సమాచారంతో పార్తాపూర్ ఎస్సై రామేశ్వర్ చతుర్వేది స్వయంగా అడవులకు వెళ్లి వారిని కలిసారు. దండకారణ్యంలో కాలినడకన వస్తున్న మావోయిస్టులకు ఆహారం లేదని తెలుసుకుని, వారికి భోజన ఏర్పాట్లు చేసి, వారితో కలిసి అడవిలో భోజనం చేశారు. పార్తాపూర్ ఏరియా కమిటీకి చెందిన రాధిక కుంజం, సందీప్ కడియం, రైను పద్మ తమ ఆయుధాలతో లొంగిపోయారు.





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** సోమవారం నాడు శ్రీమతి, డాక్టర్. జూలూరి ధనలక్ష్మి ని తెలంగాణ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ గా నిమయకం ను పురస్కరించుకొని గాంధీభవన్ లోని వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించిన బద్దం సతీష్ గౌడ్ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఈకార్యాక్రమంలో పాల్గొన వారు చేతనే జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, నవీన్ గౌడ్, అనీష్, ఆనంద్, శ్రీనివాస్ తదితరులు.

# ఈవీ కారులో మంత్రి పొన్నం, ఎమ్మెల్యే దానం ప్రయాణం

హైదరాబాద్ వైరా ఈవీ వాహనాలను ప్రోత్సహించడంలో భాగంగా మినిస్టర్ క్వార్టర్స్ నుండి అసెంబ్లీ కి ఎలక్ట్రిక్ కారులో మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రయాణం చేసారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాలకు 10-20 శాతం ప్రోత్సాహానికి ముందుకు వచ్చిన టాటా మోటార్స్ ను అభినందించిన మంత్రి పొన్నం, మినిస్టర్ క్వార్టర్స్ నుండి అసెంబ్లీ కి ఎలక్ట్రిక్ కారు లో ప్రయాణం చేసారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడానికి ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చింది . ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాల్లో కంపెనీలు 10-20 శాతం రాయితులు కల్పిస్తున్నాయి. ఇవి పాలసీలో భాగంగా ప్రభుత్వం 100% రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఇచ్చింది.. ఇప్పటి వరకు దాదాపు వెయ్యి కోట్లు మినహాయింపు ప్రభుత్వం కల్పించింది. ఈవీ వాహనాల ప్రోత్సాహంలో భాగంగా చార్జింగ్ స్టేషన్ లు , మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఈరోజు రాయితీ ప్రకటించడానికి ముందుకు వచ్చిన టాటా మోటార్స్ కి అభినందనలు ధన్యవాదాలన్నారు.

ఇప్పటికే మహీంద్ర ఎలక్ట్రిక్, గ్రావిటన్ మోటార్స్,ఓలా ఎలక్ట్రిక్స్, ఆతార్ ఎనర్జీ కంపెనీలు ముందుకు వచ్చాయి.. ఈవీ వాహనాలను ప్రోత్సహించడానికి మరిన్ని కంపెనీలు ముందుకు రావాలని ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేస్తున్ననని అన్నారు.

# సింగరేణి ఓసీటూ విపిఆర్ ఓబి కంపెనీలో ఘోర ప్రమాదం...

## బీహార్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు కార్మికులలో ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం.. ముగ్గురికి తీవ్ర గాయాలు...

మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి గాఅ-2 విపిఆర్ ఓబీ కంపెనీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది ,సాని ట్రక్ (డంపర్ ) ను ఐదుగురు కార్మికులు మరమ్మతులు చేస్తుండగా టైర్ పేలిపోవడంతో ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గరికి తీవ్రయాలు అయ్యాయి. మరొకరి పరిస్థితి విషమంగా వుంది. గాయపడిన ప్రైవేట్ కార్మికులను సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, వివరాల్లోకెళ్తే : మణుగూరు సింగరేణి ఓసి టు వి పి ఆర్ ఓబీ కంపెనీ లో సాని ట్రక్ ( డంపర్ ) టైరు బేరింగ్ లాక్ కావడంతో, టైర్లు తీసివేస్తుండగా బేరింగ్ రింగు లూస్ కావడంతో ఎయిర్ లాక్ కావడంతో భారీ శబ్దంతో టైర్ బ్లాస్ట్ అయిందని స్థానిక కార్మికులు చెబుతున్నారు... బీహార్ రాష్ట్రానికి చెందిన సర్ఫరాజ్ ( 40 ) టైర్ ఫిట్టర్ అక్కడికక్కడే మృతి చెందగా సాహెబ్ బల్ యాదవ్ (50 ) డ్రైవర్ పరిస్థితి విషం... మంద కుమార్ ( 26 ) మెకానిక్, జగదీష్ కుష్వల్ (50 ) టైర్ సెక్షన్, ఎండి తజన్ సారీ ( 26 ) టైర్ ఫిట్టర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## చిలకలూరు లో ఓఎన్జీసీ అన్వేషణ అందోళనలో రైతులు

నంద్యాల రుద్రవరం మండలం చిలకలూరులో ఆయిల్, గ్యాస్ సర్వే కలకలం రేపింది. ఓఎన్జీసీ సిబ్బంది చమురు గ్యాస్ నిక్షేపాల కోసం అన్వేషిస్తున్నారు. అభివృద్ధి కోణంలో ఇది మంచి పరిణామమే అయినా రైతులకు మాత్రం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా ఓ ఎన్ జి సి లేదా ఇతర చమురు సంస్థలు సిస్మిక్ సర్వే నిర్వహిస్తాయి. భూమి లోపలి పొరల్లో చమురు లేదా గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి చిన్నపాటి రంధ్రాలు వేసి పరీక్షలు చేస్తారు. ఈ ప్రాథమిక సర్వేలో సేకరించిన వాటిని విశ్లేషణ కోసం ఢిల్లీ లేదా ఇతర ప్రధాన కార్యాలయాలకు పంపిస్తారు. అక్కడ నివేదిక సానుకూలంగా వస్తేనే తదుపరి తవ్వకాలు చేపడతారు. సర్వే సమయంలో పంటలకు నష్టం జరిగితే ఆ సంస్థలో రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలి. నిక్షేపాలు ఉన్నాయని నిర్ధారణ అయ్యి భూమిని సేకరించాల్సి వస్తే ప్రభుత్వం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి, భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం అందిస్తుంది.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం..

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**రాజన్న సిరిసిల్లజిల్లా,మార్చి-30(ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# నింగికి ఎగసిన నిత్యావసర సరుకుల ధరలు

## (సి. హెచ్. ప్రతాప్)

ప్రస్తుత సమాజంలో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకోబోయే వరకు ప్రతి మనిషికి అవసరమయ్యే పాలు, కూరగాయలు, బియ్యం, పప్పులు, వంట నూనె వంటి వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గత కొద్ది నెలలుగా మార్కెట్లో ధరల పెరుగుదల తీరును గమనిస్తే సామాన్యుడి నెలవారీ బడ్జెట్ పూర్తిగా తలకిందులవుతోంది.ధరల పెరుగుదలకు ప్రధాన కారణం ఇంధన ధరల పెంపు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. రైతుల వద్ద నుండి మార్కెట్లకు సరుకులను చేరవేసే వాహనాల అద్దెలు పెరగడంతో ఆ భారం నేరుగా వినియోగదారుడిపై పడుతోంది. దీనికి తోడు అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దిగుమతి చేసుకునే వంట నూనెలు, ముడి చమురు ధరలు పెరగడం దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రూపాయి విలువ పతనం కావడం కూడా దిగుమతి ఖర్చులను పెంచి ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది.మరోవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటల దిగుబడి తగ్గడం, అకాల వర్షాల వల్ల నిల్వ ఉన్న సరుకులు పాడవ్వడం వల్ల మార్కెట్లో డిమాండ్ పెరిగి సరఫరా తగ్గింది. ముఖ్యంగా కందిపప్పు, మినపప్పు వంటి పప్పుదినుసుల ధరలు ఏడాది కాలంలో గణనీయంగా పెరిగాయి. ఉల్లిగడ్డలు, టమాట వంటి కూరగాయల ధరలు అస్థిరంగా మారుతూ సామాన్యుడిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. వ్యాపారులు, మధ్య దళారీలు సరుకులను అక్రమంగా నిల్వ ఉంచి కృత్రిమ కొరతను సృష్టించడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం అవుతోంది.పెరిగిన ధరల వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు రెట్టింపు అవ్వడంతో విద్య, వైద్యం వంటి ఇతర అవసరాలకు డబ్బులు సరిపోని పరిస్థితి ఏర్పడింది. పౌష్టికాహారం కొనుగోలు చేయలేక అనేక కుటుంబాలు ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నాయి. ఏప్రిల్ 1 నుండి అనేక రకాల మందుల ధరలు కూడా పెరగనున్నాయనే వార్తలు ప్రజలను మరింత కలవరపెడుతున్నాయి.ప్రభుత్వాలు ఈ ధరల పెరుగుదలను అదుపు చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ నిల్వలను అరికట్టడం, నిత్యావసర సరుకుల చట్టాన్ని కఠినంగా అమలు చేయడం వంటి చర్యల ద్వారా ధరలను స్థిరీకరించవచ్చు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే, వినియోగదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులను అందుబాటులో ఉంచాలి. పౌర సరఫరాల శాఖ నిరంతరం మార్కెట్ ధరలను పర్యవేక్షిస్తూ ప్రజలపై భారం పడకుండా చూడాలి. లేనిపక్షంలో సామాన్యుడి బ్రతుకు భారంగా మారి ఆర్థిక అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

# మంత్రి జూపల్లిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**మార్చి 30, 2026-నిర్మల్:- అవార్డులు అధికారుల కృషికి కొలమానాలని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటీవలే నిర్మల్ జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించినందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు లభించడం ఎంతో గర్వకారణం అని మంత్రి ప్రశంసించారు. పొనికివనం, ఏర్పాటు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు అధికారులను మెచ్చుకున్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తూ, మార్గ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రికి, మంత్రి జూపల్లి, సీతక్క, దామోదర రాజనరసింహ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో డి ఆర్ డి ఓ విజయలక్ష్మి,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తదితరులు ఉన్నారు.



# సిటీ రోడ్స్ కు ఫుల్ నిధులు

హైదరాబాద్, మార్చి 30 హైదరాబాద్ నగరంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాయి.
జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రతి జోన్‌కు రూ.25 కోట్ల చొప్పున మొత్తం రూ.150 కోట్లు కేటాయించారు. కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద రూ.3,145 కోట్లతో 1,045 కి.మీ ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనున్నారు. ఈ పనులు పూర్తయితే నగరవాసులకు గుంతల నుంచి విముక్తి లభించి, ప్రయాణం సాఫీగా సాగనుంది.హైదరాబాద్ మహానగరంలో వాహనదారుల ఇబ్బందులు తొలగనున్నాయి. ఇక నుంచి ప్రయాణం సాఫీగా సాగనుంది. నగర ప్రజల ప్రయాణాన్ని సుఖమయం చేసేందుకు మూడు నగరపాలక సంస్థలు నడుం బిగించాయి. జీహెచ్ఎంసీ , సైబరాబాద్ నగరపాలక సంస్థ, మల్కాజిగిరి నగరపాలక సంస్థ సంయుక్తంగా రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేశాయి. ఇప్పటికే సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్లు జోన్ల వారీగా టెండర్ల ప్రక్రియను ప్రారంభించగా.. తాజాగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నగరంలోని ఆరు జోన్లకు కలిపి రూ.150 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించారు. ప్రతి జోన్‌కు రూ.25 కోట్ల చొప్పున కేటాయించిన ఈ బడ్జెట్‌తో అత్యవసర రోడ్ల మరమ్మతులు చేపట్టనున్నారు. మార్చి 31వ తేదీలోపు రహదారుల అంచనాలు రూపొందించి.. ఉన్నతాధికారుల ఆమోదం పొందాలని జోనల్ కమిషనర్లకు కమిషనర్ కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం పాత జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్లలో కార్పొరేటర్లకు కేటాయించిన కోటి రూపాయల నిధులలో మెజారిటీ వాటా సీసీ రోడ్ల నిర్మాణానికే ఖర్చవుతోంది.
దీనివల్ల ప్రధాన అంతర్గత రహదారుల నిర్వహణ కుంటుపడుతోందన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే కమిషనర్ కేటాయించిన రూ.150 కోట్ల నిధులు అత్యంత కీలకంగా మారాయి. ఇప్పటికే చార్మినార్, సికింద్రాబాద్ జోన్ల అధికారులు స్పందించి పనులకు ఆమోదం పొందుతున్నారు.
మరోవైపు సీఎంసీకి రూ.500 కోట్లు, ఎంఎంసీకి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించగా.. అందులో సీఎంసీ రూ.300 కోట్లు, ఎంఎంసీ రూ.250 కోట్ల విలువైన పనులకు గ్రీన్ సిగ్నల్ పొందాయినగర విస్తరణతో రహదారుల సవాళ్లు కూడా పెరిగాయి. గతంలో 9 వేల కిలోమీటర్లుగా ఉన్న రోడ్ల పొడవు, శివారులోని 27 స్థానిక సంస్థల విలీనంతో ఏకంగా 14,787.66 కిలోమీటర్లకు చేరింది. ఈ శివారు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉన్న మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడం ఇప్పుడు ఇంజినీరింగ్ విభాగం ముందున్న ప్రధాన లక్ష్యం. దీనికి తోడు 'కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం'కింద 1045.01 కిలోమీటర్ల ప్రధాన రహదారులను రూ.3,145 కోట్ల భారీ వ్యయంతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భారీ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే.. నగరవాసులు ట్రాఫిక్ కష్టాల నుంచి గట్టెక్కడమే కాకుండా, ప్రమాద రహితంగా సాఫీగా ప్రయాణించే వీలుంటుంది. దాంతో పాటు ఆయా కాలనీలు రహదారుల పరంగా అభివృద్ధి చెందనున్నాయి. త్వరలోనే ఈ రోడ్ల నిర్మాణ పనులు పట్టాలెక్కనుండగా.. ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని అధికారులు టార్గెట్‌గా పెట్టుకున్నారు.

# నెల్లూరు జిల్లాలో జంట హత్యలు



నెల్లూరు జిల్లాలో జంట హత్యల కలకలం చోటుచేసుకుంది. కొడవలూరు మండలం గండవరం పొలాల్లో దుండగులు ఇద్దరిని దారుణంగా హత్య చేశారు. మృతులను దస్తగిరి మండలానికి చెందిన వెంకటేశ్ (29), సంగం మండలానికి చెందిన బాలవెంకయ్య (26)గా గుర్తించారు. పాత కక్షలతోనే ఈ హత్య జరిగిందా..? ఇతర కారణాలేమైనా ఉన్నాయా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అహోబిలంలో అన్యమత ప్రచారం

నంద్యాల జిల్లా లోని ఆళ్లగడ్డ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఆదివారం అన్యమత ప్రచారం కలకలం రేపింది.. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి అత్యంత సమీపంలో అన్యమతస్తులు షెడ్లు వేసి ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు..దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని వాళ్ళని అడ్డుకున్నారు..అక్కడినుంచి అన్యమతస్తులను బయటికి పంపించారు.. గత కొన్ని నెలలుగా నుండి ఇలాగే కొనసాగుతూనే ఉందని, పవిత్ర ఆలయ సమీపంలో అన్యమత ప్రచారం చేయకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు

# అదిలాబాద్, నాగార్జనసాగర్ లలో ఎయిర్ పోర్టు

హైదరాబాద్, మార్చి 30, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉడాన్ 2.0' పథకం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విమానయాన సౌకర్యాలు భారీగా మెరుగుపడనున్నాయి.తెలంగాణలోని ఆదిలాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగర్‌లలో కొత్త విమానాశ్రయాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఉడాన్ 2.0 కింద కేటాయించిన రూ.28,000 కోట్లతో దేశవ్యాప్తంగా 100 ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులను అభివృద్ధి చేయనున్నారు.తెలంగాణ, ఏపీ ప్రజలకు కేంద్రం తీపి కబురు చెప్పింది. రెండు రాష్ట్రాల్లో కొత్తగా ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించిన 'ఉడాన్ 2.0' పథకం రెండు తెలుగు రాష్ట్రాల్లో పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త జవజీవాలను అందించబోతోంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా లభించబోయే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఇప్పటికే ఉన్న ఎయిర్‌స్ట్రిప్‌లను పూర్తిస్థాయి విమానాశ్రయాలుగా మార్చడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల తెలంగాణలోని ఆదిలాబాద్, ఏపీలోని పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలకు విమాన కనెక్టివిటీ లభించనుంది.ఆదిలాబాద్‌లో ప్రస్తుతం రక్షణ శాఖ అధీనంలో ఉన్న ఎయిర్‌ఫోర్స్ ఎయిర్‌స్ట్రిప్‌ను తాము స్వాధీనం చేసుకోబోమని, దానికి ఆనుకుని ఉన్న అదనపు భూమిని సేకరించి పౌర విమానయాన విమానాశ్రయాన్ని నిర్మిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అలాగే.. హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు రన్‌వే కింద ట్రాఫిక్ టన్నెల్ నిర్మాణానికి కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు భరిస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఉడాన్ 2.0 కింద కేటాయించిన రూ.28,000 కోట్లలో రూ.12,000 కోట్లు విమానాశ్రయాల అభివృద్ధికి, రూ.3,500 కోట్లు 200 హెలిపోర్టుల నిర్మాణానికి కేటాయించారు. విమానయాన సంస్థల నష్టాలను భర్తీ చేసే 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' కోసం మరో రూ.10,000 కోట్లు వెచ్చించనున్నారు.తెలంగాణలో వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు ఫైలు ప్రస్తుతం వివిధ శాఖల సంప్రదింపుల దశలో ఉందని, జూన్‌లో దీనికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. కొత్తగూడెం, బసంత్‌నగర్ ఎయిర్‌పోర్టులకు సంబంధించి సరైన భూమిని చూపిస్తే వెంటనే చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విజయవాడ గన్నవరం విమానాశ్రయ విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వచ్చే ఏడాది జూన్ కల్లా ఇవి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.మరోవైపు, భారత విమానయాన రంగంలో విప్లవాత్మక మార్పుగా 'ఎంబ్రాయిర్' సంస్థ దేశీయంగా విమానాల తయారీపై ఆసక్తి చూపుతోందని మంత్రి తెలిపారు. 2028 చివరి నాటికి భారత్‌లో తయారైన తొలి విమానాన్ని తీసుకురావాలన్న లక్ష్యంతో ఆ సంస్థ కసరత్తు చేస్తోందని, ఇది 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా పెద్ద విజయమని ఆయన కొనియాడారు. ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తయితే, తెలుగు రాష్ట్రాల మధ్య, దేశంలోని ఇతర ప్రధాన నగరాల మధ్య ప్రయాణ దూరం భారీగా తగ్గడమే కాకుండా ఆర్థిక ప్రగతికి బాటలు పడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# దవాఖానాల్లో సూపర్ స్పెషాల్టీ డాక్టర్లు..

హైదరాబాద్, మార్చి 30, ఉస్మానియా, గాంధీ వంటి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవాస తెలుగు వైద్య నిపుణుల సేవలను ప్రవేశపెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం వినూత్న ప్రణాళికను సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. విదేశీ వైద్యులను సమన్వయం చేసేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను వైద్య ఆరోగ్య శాఖ రూపొందిస్తోంది. దీని ద్వారా విదేశాల నుండి వచ్చే నిపుణులు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి వీలు కలుగుతుంది. రాష్ట్రంలో వైద్యారోగ్యశాఖను పటిష్ఠం చేయటమే కాకుండా.. పేదలకు అంతర్జాతీయ స్థాయి చికిత్సను అందుబాటులోకి తీసుకొస్తుంది.పేదరోగులకు నిజంగా ఇది తీపి కబురే. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందనుంది.
వైద్యారోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ.. విదేశాల్లో స్థిరపడిన ప్రవాస తెలుగు వైద్య నిపుణుల సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలోని పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రులలో త్వరలో విదేశీ వైద్య నిపుణుల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రవాస భారతీయులైన నిపుణుల నైపుణ్యాన్ని ఇక్కడి పేద రోగులకు ఉచితంగా అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ వేగంగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందిస్తూ.. విదేశీ వైద్యులను సమన్వయం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసింది.చాలామంది విదేశీ డాక్టర్లకు తమ మాతృభూమికి సేవ చేయాలనే తపన ఉన్నప్పటికీ, సరైన వేదిక లేక వెనుకంజ వేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఒక కేంద్రీకృత వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెస్తోంది. ఈ పోర్టల్ ద్వారా వైద్యులు తమ స్పెషలైజేషన్, వారు హైదరాబాద్‌లో అందుబాటులో ఉండే రోజులు, కేటాయించగలిగే సమయాన్ని నమోదు చేసుకోవచ్చు. వ్యక్తిగత కారణాలతో లేదా వైద్య సదస్సుల కోసం హైదరాబాద్ వచ్చే నిపుణులు, తమ విరామ సమయంలో కొన్ని రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు నిర్వహించడం లేదా వైద్య విద్యార్థులకు 'గెస్ట్ ఫ్యాకల్టీ'గా బోధించడం వంటి సేవలు అందించవచ్చు.హైదరాబాద్ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలకు కేంద్రంగా మారింది. విదేశాలతో పోలిస్తే ఇక్కడ వైద్య ఖర్చులు తక్కువగా ఉండటం, అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉండటంతో విదేశీ రోగులు కూడా హైదరాబాద్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అంతర్జాతీయ నిపుణులు సేవలు అందించడం ద్వారా, ప్రభుత్వ రంగంలో వైద్య ప్రమాణాలు మరింత మెరుగుపడతాయి. గతంలో విదేశాల్లో పనిచేసిన అనేక మంది నిపుణులు ప్రస్తుతం ఇక్కడి కార్పొరేట్ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారు. వారి అనుభవాన్ని ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొనసాగించటం ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా దక్కుతుంది. ఈ మేరకు రేవంత్ సర్కార్ ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తుంది. ఈ నిర్ణయాలు అమల్లోకి వస్తే పేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం రూపాయి ఖర్చు లేకుండా అందుతుంది.ఇక హైదరాబాద్ నగరంలో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటైంది. ఎల్బీనగర్‌కు మెడికల్ కాలేజీ కేటాయిస్తూ మంత్రి దామోదర రాజనర్సింహ్మా కీలక ప్రకటన చేశారు. ఇప్పటి వరకు మహేశ్వరం పేరుతో మెడికల్ కాలేజీగా ఉండగా.. ఇక నుంచి ఎల్బీనగర్‌కు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

# కొత్త నియోజకవర్గాలు... కలిసొచ్చేదెవరికి

కరీంనగర్, మార్చి 30, కేంద్రం ఇటీవల నియోజకవర్గాల పునర్విభజనకు అనుమతి ఇచ్చింది. జనాభా ఆధారంగా పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాల నుంచి అభ్యంతరాలు రావడంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల్లో 50 శాతం పెంచాలని ప్రతిపాదించింది. దీంతో తెలంగాణలో ప్రస్తుతం 119 స్థానాలు ఉండగా కొత్తగా 60 అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఉమ్మడి జిల్లాల వారీగా 5 స్థానాలు పెరగబోతున్నాయి. దీంతో కరీంనగర్ జిల్లా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సరిహద్దులు మారిపోవడం ఖాయం. దశాబ్దాలుగా ఒకే నియోజకవర్గంలో పట్టు సాధించిన నాయకులకు ఇది పెద్ద తలనొప్పిగా మారింది. మరోవైపు కొత్త నియోజకవర్గాలు ఏర్పడితే తమ సామాజిక సమీకరణాలు కలిసొస్తాయని, తమ రాజకీయ కల నెరవేరుతుందని ద్వితీయ శ్రేణి నేతలు ఆశపడుతున్నారు. ఈ చదరంగంలో ఎవరికి లాభం? ఎవరికి నష్టం? అనేది ఆసక్తికర అంశంగా మారిందఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుతం 13 అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు, ఒక పార్లమెంటు స్థానాన్ని కలిగి ఉంది. ఈ నియోజకవర్గాల్లో కొన్ని దశాబ్దాలుగా ఒకే పార్టీ లేదా ఒకే కుటుంబం ఆధీనంలో ఉన్నాయి. సామాజిక సమీకరణాలు, స్థానిక సమస్యలు, అభివృద్ధి పనుల ఆధారంగా ఓటర్లు నిర్ణయం తీసుకుంటున్నారు. కానీ నియోజకవర్గాల పెంపు జరిగితే ఈ సమీకరణాలన్నీ మారిపోయే అవకాశం ఉంది.నియోజకవర్గాల పునర్విభజనతో దశాబ్దాలుగా ఒకే నియోజకవర్గంలో పట్టు సాధించిన సీనియర్ నేతలకు నియోజకవర్గాల పునర్విభజన పెద్ద తలనొప్పిగా మారింది. పట్టు ఉన్న ప్రాంతాలు వేరు నియోజకవర్గాల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. వారికి మద్దతుగా ఉన్న ఓటు బ్యాంకు రెండు లేదా మూడు నియోజకవర్గాలుగా విభజించబడే అవకాశం ఉంది. కొత్త నియోజకవర్గాల్లో కొత్త నేతలు పోటీకి దిగే అవకాశం ఉంది.నియోజకవర్గాల పెంపు ద్వితీయ శ్రేణి నేతలకు, యువ నేతలకు పెద్ద అవకాశంగా మారింది.
కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం లభిస్తుంది. తమ సామాజికవర్గం ఆధిక్యం ఉన్న ప్రాంతాలు కొత్త నియోజకవర్గంగా ఏర్పడితే, గెలుపు అవకాశాలు పెరుగుతాయి. పార్టీలు కూడా కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి.రాజకీయ పార్టీలకు నియోజకవర్గాల పెంపు వ్యూహాత్మక అవకాశంగా మారింది. తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను కలిపి, కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. విభజన వల్ల అధికార పార్టీ ఓటు బ్యాంకు చీలి, తమకు లాభం చేకూరుతుందని ఆశిస్తుంది. కొత్త నియోజకవర్గాల్లో తమ ప్రాబల్యం చూపించే అవకాశం లభిస్తుంది.కరీంనగర్ జిల్లాలో వివిధ సామాజిక వర్గాలు(రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ) ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ సమీకరణాలు మారిపోతాయి. కొత్త నియోజకవర్గాల్లో ఒకే సామాజిక వర్గం ఆధిక్యం ఏర్పడితే, ఆ వర్గం నేతకు అవకాశం లభిస్తుంది. వివిధ వర్గాలు సమానంగా ఉన్న నియోజకవర్గాల్లో పోటీ మరింత తీవ్రంగా మారుతుంది. ఒకే సామాజిక వర్గం ఆధిక్యం లేనప్పుడు, వివిధ వర్గాల కూటమి అభ్యర్థి గెలుపు నిర్ణయిస్తుంది.నియోజకవర్గాల పెంపు ఖాయమైతే, పార్టీల లోపల టికెట్ ఆకాంక్షలు పెరుగుతాయి. సీనియర్ నేతలు, యువ నేతల మధ్య ఘర్షణ తప్పదు. టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారే అవకాశం ఉంది. ఒకే పార్టీ గెలవడం కష్టమైన నియోజకవర్గాల్లో, కూటమి రాజకీయాలు ముఖ్యమవుతాయి. వివిధ సామాజిక వర్గాల నేతలతో కూటమి ఏర్పాటు చేసుకుని, గెలుపును సాధించే ప్రయత్నం జరుగుతుంది. కొత్త నియోజకవర్గాల్లో ప్రచార వ్యూహాలు మారాల్సి ఉంటుంది.
సోషల్ మీడియా, డిజిటల్ ప్రచారం మరింత ముఖ్యమవుతుంది. స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాల్సి ఉంటుందినియోజకవర్గాల పెంపు కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో పెద్ద మార్పును తీసుకురాబోతోంది. దశాబ్దాలుగా పట్టు సాధించిన సీనియర్ నేతలకు ఇది సవాలుగా మారితే, యువ నేతలకు, ద్వితీయ శ్రేణి కార్యకర్తలకు ఇది సువర్ణావకాశంగా మారింది.

## అతిసార తో పలువురు ఆసుపత్రుల పాలు

పల్నాడు,ఈపూరు మండలం పోనుగోటివారిపాలెంలో అతిసార ప్రబలింది. వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు 20 మందికి పైగా గ్రామస్తులు గురయ్యారు. వారం రోజులుగా వరుసగా అతిసార బారిన పడుతున్నారు. నరసరావుపేట, ముప్పాళ్ల ఆస్పత్రుల్లో అతిసార బాధితులకు చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో తాగునీటిని పరీక్షించి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్.

# అసెంబ్లీ సాక్షిగా రేవంత్ చెడుగుడు

హైదరాబాద్, మార్చి 30, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయింది. సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్ మంత్రులతో కలిసే నిర్ణయాలు తీసుకుటున్నారు. ఢిల్లీకి వెళ్లినా ఒకరిద్దరు మంత్రులను తీసుకెళ్లడం ఆనవాయితీగా పెట్టుకున్నారు.
విదేశీ పర్యటనలకు కూడా మంత్రులు వెళు _న్నారు. అయితే రెండున్నరేళ్లయినా సీఎం సత్తాను మంత్రులు సరిగా గుర్తించలేదు. కానీ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి తాజాగా తన రాజకీయ పటుత్వాన్ని, వాదనా చాతుర్యాన్ని ప్రదర్శించడంతోపాటు, ప్రతిపక్ష నేత హరీశ్ రావుపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించి గులాబీ శిబిరానికి ఊహించని షాకిచ్చారు.
ఈ ఘటన తర్వాత కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ మంత్రులకు కూడా తమకు, సీఎంకు మధ్యనున్న నాయకత్వ అంతరాన్ని, రేవంత్ 'విలువ'ను స్పష్టంగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడిందిఇతర పార్టీల మాదిరిగా కాకుండా, కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన రాజకీయ సంస్కృతి కనిపిస్తూ ఉంటుంది. పార్టీలో సీనియర్ నేతలు ఎవరూ కూడా తమకంటే వయసులోనూ, అనుభవంలోనూ చిన్నవారైన రేవంత్ అధికృతను సులభంగా అంగీకరించలేకపోయారు.
ఎన్నికల సమయంలో పది మంది ఎమ్మెల్యేల్ని గెలిపించుకోవడానికి ముందుకు రాని నేతలు, అధికారం వచ్చిన తర్వాత మాత్రం మంత్రి పదవుల కోసం పోటీపడ్డారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ చేతికే అధికార దండాన్ని అప్పజెప్పింది. ఇది ఆయన సామర్థ్యానికి నిదర్శనం. అసెంబ్లీ సమావేశాలు సీఎం సత్తాను మరోసారి నిరూపించాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై హరీశ్ రావు విరుచుకుపడిన సమయంలో, ఇతర మంత్రుల దగ్గర సరైన సమాధానాలు లేకపోయాయి. ఈ తరుణంలో రంగంలోకి దిగిన రేవంత్, హరీశ్ వాదనను పూర్తిగా ఖండించారు. కేవలం వాదనతోనే కాకుండా, సీబీసీఐడీ విచారణకు ఆదేశించడం ద్వారా ప్రతిపక్షాన్ని నిలువరించారు. ఇది ఆయన నిర్ణయ తీసుకునే సామర్థ్యాన్ని చాటిచెప్పింది. ఈ ఘటన తర్వాత, తాము కేవలం పాలనలో భాగస్వాములమే కానీ, నిజమైన నాయకుడు సీఎం మాత్రమేనని మంత్రులకు అర్థమైంది.రేవంత్ నాయకత్వ సామర్థ్యానికి ఇది కేవలం రాష్ట్రస్థాయి గుర్తింపు మాత్రమే కాదు జాతీయస్థాయి గుర్తింపు వచ్చింది. 2025లో దేశంలోనే అత్యంత శక్తిమంతులైన 100 మంది జాబితాలో రేవంత్ రెడ్డికి 28వ స్థానం దక్కింది. గత ఏడాదితో పోలిస్తే 11 స్థానాలు మెరుగుపరచుకున్నారు.
జాతీయ స్థాయిలో ఇండి కూటమిలో ఆయన పోషిస్తున్న కీలక పాత్ర, తెలంగాణలో తీసుకువచ్చిన సంస్కరణలే ఈ గుర్తింపుకు కారణం.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన తప్పులు, మితిమీరిన ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ విజయానికి కారణమయ్యాయని అంటారు.
కానీ, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, అధికారాన్ని నిలబెట్టుకునే విషయంలో రేవంత్ కీలక పాత్ర పోషించారు.
అసెంబ్లీ సాక్షిగా ఆయన ప్రదర్శించిన పటుత్వం, సీనియర్ మంత్రులకు తమ 'విలువ'కు, సీఎం 'విలువ'కు మధ్యనున్న తేడాను స్పష్టంగా చూపించింది.

# పేటలో తృటిలో తప్పిన ప్రమాదం..

## ఇంజనీరింగ్ కాలేజ్ బస్సును ఢీకొట్టిన ఇన్నోవా..

చిలకలూరిపేట మండల పరిధిలోని పసుమర్తిసమీపంలో నూతన జాతీయ రహదారిపై సోమవారం ఉదయం పెను ప్రమాదం తృటిలో తప్పింది.ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సును ఒక ఇన్నోవా వాహనం బలంగా ఢీకొట్టింది.కళాశాల బస్సు ఎప్పటిలాగే ఇంకొల్లు నుండి నరసరావుపేట వైపు విద్యార్థులతో వెళ్తుండగా,పసుమర్తి వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది.వేగంగా వచ్చిన ఇన్నోవా వాహనం నియంత్రణ కోల్పోయి బస్సును ఢీకొట్టింది.ప్రమాద సమయంలో బస్సులో ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నట్లుసమాచారం.ఈ ప్రమాదంలో బస్సు స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ, విద్యార్థులందరూ ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని కళాశాలయాజమాన్యం అధికారికంగా ధృవీకరించింది.ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన కాలేజీయాజమాన్యం,ఘటనా స్థలానికి మరో బస్సును పంపించి విద్యార్థులను సురక్షితంగా కళాశాలకు తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు మరియు ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎక్సావేటర్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ పీవీ మార్గ్ లో సంజీవయ్య పార్క్ సమీపంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నూతనంగా చెరువుల పూడికతీత , కలుపు మొక్కల తొలగింపు కోసం తీసుకొచ్చిన అధునాతన ఎక్సావేటర్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ ఇది చెరువు అడుగుభాగంలో పూడికతీత, డ్రెడ్జింగ్ పనులు, కట్టలను బలోపేతం చేయడం,నీటి కలుపు మొక్కల తొలగింపు , శిధిలాలు ు బురద తొలగింపు , పాత చెరువుల పునరుద్ధరణ చేస్తుంది కూకట్పల్లి నాలా, సరస్సులోని ఇతర ప్రదేశాలలో నీటి కలుపు మొక్కల తొలగింపు, డ్రెడ్జింగ్ మరియు పూడికతీత కు ఉపయోగిస్తారు. గణేశ విగ్రహ నిమజ్జనం, దుర్గా విగ్రహ నిమజ్జనం, బతుకమ్మ, ఛత్ పూజ మరియు ఇతర కార్యక్రమాల వంటి పండుగల సమయంలో సమర్థవంతమైన దీనిని వినియోగించవచ్చు. ప్రతి షిఫ్టు ఒక నైపుణ్యం గల ఆపరేటర్, ఒక పాక్షిక నైపుణ్యం గల ఆపరేటర్ ప్రాతిపదికన సర్వీస్ ఇంజనీర్లు ఉంటారని అన్నారు.

# మోడీ టీమ్ 2.0 ,మార్పు తప్పదా

హైదరాబాద్, మార్చి 30, దేశ రాజధానిలో ఇప్పుడు అందరి దృష్టి కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపైనే ఉంది. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన టీమ్ను ప్రక్షాళన చేయనున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన మంత్రుల శాఖల మార్పు, కొత్త ముఖాలకు చోటు కల్పించడంపై ఆసక్తికర చర్చ సాగుతోంది.

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలకు చెందిన కీలక నేతలు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు కేబినెట్ మంత్రులుగా ఉన్నారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి నిర్వహిస్తున్న శాఖలో మార్పు ఉండవచ్చని సమాచారం. అలాగే, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడుకు తన తండ్రి, దివంగత నేత ఎర్రన్నాయుడు గతంలో నిర్వహించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖను కేటాయించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయన విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. మరోవైపు, కమ్యూనికేషన్ల శాఖలో సహాయ మంత్రిగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్కు ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. ఆయనకు స్వతంత్ర హోదా కల్పించవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కొత్తగా మంత్రివర్గంలో చోటు దక్కించుకునే వారి జాబితాలో మరికొందరు తెలుగు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి: లోక్సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి కుమారుడు హరీష్ బాలయోగికి ఈసారి మంత్రివర్గంలో అవకాశం దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది.

బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి కావడం, గతంలో తండ్రి బాలయోగి స్పీకర్ గా పనిచేయడం.. ఆయనకు కలిసొచ్చే అంశాలు. ఇక బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి కూడా క్యాబినెట్లో చోటు దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి విడతలోనే పురందేశ్వరికి మంత్రి పదవి ఖాయమనుకున్నారు. అయితే సమీకరణాల దృష్ట్యా కుదలేదు.వీరితో పాటు, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పురీతో సహా పలువురు మంత్రులను పదవుల నుంచి తప్పించి, కొత్త వారికి బాధ్యతలు అప్పగించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు కేబినెట్ లో బెర్త్ ఖాయం కానుంది. ఆయనకు కీలకమైన వ్యవసాయ శాఖ కట్టబెడతారనే ప్రచారం జరుగుతోంది. వాజపేయి మంత్రివర్గంలో కూడా ఆయన ఇదే శాఖను నిర్వహించడం గమనార్హం. నితీష్ స్థానంలో ప్రస్తుతం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ను బీహార్ ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఏప్రిల్ మొదటి వారంలో కానీ, లేదా త్వరలో కొన్ని రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత కానీ ఈ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఖాయమని రాజకీయ వర్గాల సమాచారం.

# విద్యాశాఖలో యువ అధికారులు లోకేష్ మార్క్ కోసం యత్నాలు

విజయవాడ, మార్చి 30,ఏపీలో ఐఏఎస్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ బదిలీల్లో యువ ఐఏఎస్ అధికారిణికి విద్యాశాఖలో కీలక బాధ్యతలు అప్పగించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా నియమించారు. అలాగే విశాఖపట్నం కలెక్టర్గా యువ ఐఏఎస్ అభిషిక్త్ కిషోర్ను ప్రభుత్వం నియమించింది. అలాగే మరికొందరు జిల్లా కలెక్టర్లను కూడా బదిలీ చేసింది ఏపీ ప్రభుత్వం.. పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్లను బదిలీ చేసింది.. అయితే వీరిలో నలుగురు జిల్లా కలెక్టర్లు ఉన్నారు. వీరిలో రాష్ట్ర రాజధాని అమరావతి ఉన్న గుంటూరు జిల్లా కలెక్టర్, యువ ఐఏఎస్ తమీమ్ అన్సారియాకు త్వరలోనే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న కీలకమైన విద్యాశాఖలో.. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా నియమించారు. అన్సారియా 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి.. గతంలో శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్గా, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్గా, శ్రీశైలం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్గా, ప్రకాశం జిల్లా కలెక్టర్గా, గుంటూరు జిల్లా కలెక్టర్గా సేవలు అందించారు. తాజాగా పాఠశాల విద్యాశాఖ వంటి కీలక బాధ్యతల్ని అప్పగించగుంటూరు జిల్లాల కలెక్టర్గా పనిచేసిన సమయంలో అన్సారియా ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకున్నారు. అన్సారియాకు త్వరలో కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోషల్ మీడియాలో ముందుగానే చర్చ జరిగింది. ఆమె విద్యాశాఖ నూతన కమిషనర్గా రాబోతున్నారని కొందరు ట్వీట్లు చేశారు. అయితే బదిలీల్లో ఆమెకు విద్యాశాఖలోని కీలకమైన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా కీలక బాధ్యతలు అప్పగించారు.అంతేకాదు రాష్ట్రంలో కీలకమైన విశాఖపట్నం జిల్లాకు కూడా యువ ఐఏఎస్ అధికారిని కలెక్టర్గా నియమించారు. ప్రస్తుత కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ను కాకినాడ కలెక్టర్గా బదిలీ చేసి.. హరేంధిర ప్రసాద్ స్థానంలో ఏపీఐఐసీ ఎండీ ఎం అభిషిక్త్ కిషోర్ను కలెక్టర్గా నియమించింది ప్రభుత్వం. యువ ఐఏఎస్ అభిషిక్త్ కిషోర్ది నెల్లూరు.. ఆయన గతంలో పశ్చిమగోదావరి జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్గా, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా, ఏటపాక సబ్కలెక్టర్గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్గా, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్గా, అన్నమయ్య జిల్లా కలెక్టర్గా ఆరు నెలలు పని చేశారు. అనంతరం ఏపీఐఐసీ ఎండీగా బదిలీ కాగా.. తాజాగా విశాఖపట్నం కలెక్టర్గా అభిషిక్త్ కిషోర్ను నియమితులయ్యారు. విశాఖపట్నం రాష్ట్రంలో కీలకంగా మారింది.. భారీగా ఐటీ కంపెనీలు, పరిశ్రమలు వస్తున్నాయి. ఈ క్రమంలో యువ ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించారు.బదిలీల్లో భాగంగా.. విశాఖపట్నం కలెక్టర్ హరేంధిరప్రసాద్ను కాకినాడ కలెక్టర్గా బదిలీ చేయగా.. ప్రస్తుతం కాకినాడ కలెక్టర్ షాన్మోహన్ను ఏపీఈడీబీ సీఈవోగా నియమించారు. ఏపీఐఐసీ ఎండీగా ఉన్న ఎం అభిషిక్త్ కిషోర్ను విశాఖపట్నం కలెక్టర్గా నియించారు.

ఈడీబీ ఎండీగా ఉన్న సాయికాంత్ వర్మ గుంటూరు జిల్లా కలెక్టర్గా, కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతిని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్గా నియమించారు.. అక్కడ కలెక్టర్గా ఉన్న ఏఎస్ దినేశ్ కుమార్ను, ఏపీఐఐసీ(ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) ఎండీగా నియమించింది. గుంటూరు జిల్లా కలెక్టర్గా ఉన్న తమీమ్ అన్సారియాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా ప్రభుత్వం నియమించింది.

# గగన్ యాన్ మిషన్ సన్నాహాలు

బెంగళూరు, మార్చి 30, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'గగన్యాన్' మిషన్ సన్నాహాలు శరవేగంగా సాగుతున్నాయి. తొలిసారిగా భారతీయులను స్వదేశీ సాంకేతికతతో అంతరిక్షంలోకి పంపే ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం ఎంపికైన వ్యోమగాములు ప్రస్తుతం అత్యంత కఠినమైన శిక్షణా దశను దాటుతున్నారు. ఇటీవల వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా తమ శిక్షణకు సంబంధించిన ఆసక్తికరమైన దృశ్యాలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో, ఈ ప్రాజెక్టు మరోసారి తెరపైకి వచ్చింది.భారత వాయుసేనకు చెందిన అత్యుత్తమ పైలట్లు?గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా?గగన్యాన్ యాత్రకు ఎంపికైన విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరు అంతరిక్షంలో ఎదురయ్యే అతిపెద్ద సవాలు అయిన 'గ్రావిటీ రహిత స్థితి' ని తట్టుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి ఉండదు కాబట్టి, మనుషులు గాల్లో తేలుతుంటారు. అలాంటి వాతావరణంలో పనులు చేయడం, కదలడం ఎంతో క్లిష్టమైన వ్యవహారం. దీన్ని ముందుగానే అనుభవంలోకి తెచ్చేందుకు.. అంతరిక్ష పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక మార్పులు చేసిన ఎయిర్బస్ ఏ330, ఐఎల్-76 (ఎఒ-76) విమానాల్లో వీరికి శిక్షణ ఇస్తున్నారు. ఈ తరహా విమానాలను వైమానిక పరిభాషలో 'వామిట్ కామెట్స్' అని పిలుస్తారు. ఇవి గాలిలో పారాబోలిక్ ( మార్గంలో ప్రయాణిస్తూ, లోపల ఉన్నవారికి కొద్దిసేపటి పాటు గురుత్వాకర్షణ లేని వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టిస్తాయి.

ఈ భార రహిత శిక్షణపై వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా తన అనుభవాన్ని పంచుకున్నారు. "వ్యోమగామిగా శిక్షణ పొందడం అనేది కేవలం ఒక సాధారణ దినచర్య కాదు. ఇదొక విస్తృతమైన, అత్యంత కఠినమైన విజ్ఞాన శాస్త్రం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణం ఆశ్చర్యాలతో కూడుకుని ఉంటుంది. ప్రతిరోజూ మేము ఏదో ఒక ఊహించని సవాలును, సంఘటనను ఎదుర్కొంటూనే ఉంటాం" అని ఆయన పేర్కొన్నారు.గగన్యాన్ ప్రాజెక్టు ద్వారా 2027 నాటికి మానవ సహిత అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని ఇస్రో లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ యాత్రలో భాగంగా వ్యోమగాములను భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి తీసుకెళ్తారు. అక్కడ మూడు రోజుల పాటు వివిధ పరిశోధనలు నిర్వహించిన అనంతరం, వారిని సురక్షితంగా భూమికి (సముద్రంలో స్ప్లాష్డౌన్ ద్వారా) తిరిగి తీసుకురానున్నారు.

# యుద్ధం నష్టం 28 వేల కోట్లు...

న్యూయార్క్, మార్చి 30, (న్యూస పల్స్) అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కేవలం వ్యూహాత్మకంగానే కాకుండా ఆర్థిక పరంగా కూడా భారీ నష్టాలను మిగులుస్తున్నాయి. ప్రముఖ పత్రిక ది వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం కేవలం 21 రోజుల్లోనే అమెరికా సైనిక ఆస్తులకు 1.4 బిలియన్ నుండి 2.9 బిలియన్ డాలర్ల వరకు నష్టం సంభవించినట్లు అంచనా.ఈ ఘర్షణలో అత్యాధునిక యుద్ధ విమానాల నష్టం అమెరికాకు పెద్ద దెబ్బగా మారింది. ఒక ఘటనలో మిత్రదేశం కువైట్కు చెందిన విమానం పొరపాటున అమెరికాకు చెందిన ఈ-15ఇ జెట్లను కూల్చివేయడం గమనార్హం. అదేవిధంగా అత్యాధునిక ఈ-35ం లైట్నింగ్ ఎఎ కూడా అత్యవసర ల్యాండింగ్కు దిగాల్సి రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. విమానాలకే కాకుండా ఇంధన సరఫరా వ్యవస్థ కూడా తీవ్రంగా దెబ్బతింది. ఐఅ-135 స్ట్రాటోట్యాంకర్లపై జరిగిన దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అదనంగా ఓఖ-9 రీపర్ డ్రోన్లు కూడా భారీగా నాశనమయ్యాయి. ఒక్కో డ్రోన్ విలువ మిలియన్ల డాలర్లలో ఉండటంతో ఈ నష్టం మరింత పెరిగింది.రాడార్ వ్యవస్థలు కూడా ఈ దాడుల ప్రభావాన్ని తప్పించుకోలేకపోయాయి. జోర్డాన్, ఖతార్ ప్రాంతాల్లో ఉన్న కీలక రక్షణ వ్యవస్థలు దెబ్బతినడంతో అమెరికా నిఘా సామర్థ్యంపై ప్రభావం పడింది. ఇదే సమయంలో సముద్రంలో కూడా సమస్యలు ఎదురయ్యాయి. యూఎస్ నేవీకి చెందిన యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ విమాన వాహక నౌకలో అగ్నిప్రమాదం సంభవించడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో పెంటాగన్ అదనంగా 200 బిలియన్ డాలర్ల నిధులను కోరుతున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి భూయుద్ధం ప్రారంభం కాకముందే ఈ స్థాయి నష్టం సంభవించడం ప్రపంచ భద్రతపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది.

## నరసరావుపేటలో విషాదం
## ఆత్మహత్యాయత్నం చేసిన డాక్టర్ గోపి కన్నుమూత?



నరసరావుపేట, పల్నాడు జిల్లా:స్థానిక దినేష్ లాడ్జిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన డాక్టర్ గోపి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద ఘటన సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో చోటుచేసుకుంది.

# కుళ్ళిపోయిన స్థితిలో అస్తిపంజరం కనిపించడంతో కలకలం

సత్తుపల్లి ఖమ్మం జిల్లా సత్తు౯ల్లి పట్టణం సింగరేణి క్వార్టర్స్ సమీపంలోని జామాయిల్ తోటలో గుర్తుతెలియని మృతదేహం కుళ్ళి అస్తిపంజరం లా కనిపించడంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

జామాయిల్ తోటలో కుళ్ళిన స్థితిలో ఉన్న అస్తిపంజరాన్ని చూసిన స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అస్తిపంజరాన్ని పరిశీలించారు సుమారు 20 రోజుల క్రితం మరణించి ఉంటాడని అది 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన యువకుడి మృతదేహంగా భావిస్తున్నారు.. మృతదేహం పైభాగం మొత్తం ఎముకలు, పుర్రె కనపడుచుండగా కింద భాగంలో ఫ్యాంట్ మాత్రమే ఉండటంతో గుర్తించడం కష్టంగా మారింది. ఘటనా స్థలంలో పలు ఆధారాలను సేకరించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలానే పలు పోలీస్ స్టేషన్ లలో ఏమైనా మిస్సింగ్ కేసులు నమోదు అయ్యాయా అని ఆరా తీస్తున్నారు..మృతుడు ఎవరు.. హత్య లేక ఆత్మహత్య ...మృతి వెనుక కారణాలేమిటి..అన్న దానిపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్న పోలీసులు

## గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య
## ప్రిన్సిపాల్ వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ

మంచిర్యాల చెన్నూరులోని సాంఘిక బాలికల గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న గంగారం గ్రామానికి చెందిన రాళ్లబండి రమేష్?చంద్రకళ దంపతుల కూతురు శ్రీవింధ్య(13) అనే బాలిక, ఈ నెల 25వ తేదీన వసతి గృహంలో పాయిజన్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, సిబ్బంది చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శ్రీవింధ్య మృతి చెందింది. అసలు పాఠశాలలోకి పాయిజన్ ఎలా వచ్చిందని ప్రశ్నించగా, 20 రోజుల ముందు విద్యార్థులందరూ బయటికి వెళ్ళారని, అప్పుడు కొని ఉంటుందని సిబ్బంది సమాధానం ఇస్తున్నారు.

ఐసీయూలో ఉన్న బాలిక నుండి, సిబ్బంది తమకు అనుకూలంగా వాగ్మూలం తీసుకున్నారని బాలిక కుటుంబ సభ్యుల ఆరోపణ.

పోలీసులకు, తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండానే ఆసుపత్రికి తరలించడంపై అనుమానాలు ఉన్నాయని, తమ కూతురు సిబ్బంది వేధింపులు తాళలేకనే ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తూ బాలిక తల్లిదండ్రులు నిరసనకు దిగారు.

## సీఎం చంద్రబాబు ఒంటిమిట్ట పర్యటన
## ఏర్పాట్లు పరిశిలించిన మంత్రి సవిత

కడప ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి కల్యాణోత్సవం సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక వద్ద ఏర్పాట్ల ను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ టిటిడి జె ఈ ఓ .వీర బ్రహ్మం తదితరులు పరిశీలించారు.

శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 01 న కళ్యాణం నకు సంబంధించి కళ్యాణ వేదిక వద్ద వేగంగా జరుగు తున్న ఏర్పాట్ల ను మరియు హెలిప్యాడ్ ను పరిశీలించారు.

ఏప్రిల్ 01 న కల్యాణోత్సవం లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించ నున్న నేపథ్యం లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అధికారులకు జిల్లా ఇంచార్జి మంత్రి ఆదేశాలు జారీ చేసారు. ఈ పర్యటన లో సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే పాల్గొన్నారు.

## మొత్తం 5 సార్లు మాపై దాడి చేసారు?
## ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నారు?,కోర్టు ఆదేశాలున్నా బేఖాతరు

హైదరాబాద్ మంత్రి పొంగులేటి కుమారుడు హర్షారెడ్డి భూకబ్జా బాగోతం బాధితుడు సతీష్ షా వివరించారు. కేటీఆర్ సమక్షంలో అయన మీడియాతో మాట్లాడారు. 1969 నుండి 2025 వరకు మా భూములకు ఎలాంటి ఇబ్బంది లేదు నాటి నుండి భూమిలో మేమే ఉన్నాం. పొంగులేటి హర్షా రెడ్డి ముందు మా ఇంటికి వచ్చాడు తరువాత వాళ్ళ తండ్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా వచ్చాడు. ముందు మమ్మల్ని రెండు మూడు ఎకరాల భూమి అడిగారు తరువత మొత్తం భూములు ఇవ్వమని అడిగారు. మేము భూములు ఇవ్వము అని చెప్పాం. సర్వేయర్ శ్రీనివాస్ మాకు తెలియకుండానే మా భూములు సర్వే చేసారు. ఇప్పుడు మేము కూర్చున్న ల్యాండ్స్ కూడా మావే అని పొంగులేటి కుమారుడు చెప్తున్నాడు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భూ పంచనామా చేసారు. అయన చేసిన సర్వే పంచనామా అన్ని హైకోర్టు సస్పెండ్ చేసింది. నవీన్ మిట్టల్, పొంగులేటి కుమారుడు హర్ష ఈ భూముల కోసం మీటింగ్స్ పెట్టుకున్నారు. ఇదంతా జరుగుతున్న సమయంలో ఒక రోజు రాత్రికి రాత్రి జేసీబీ బుల్డోజర్లు తెచ్చి గోడలు కూల్చి కబ్జాకు ప్రయత్నం చేసారు. కూల్చింది రాఘవా కంస్ట్రక్షన్ అని తెలిసింది. మొత్తం 5 సార్లు మాపై దాడి చేసారు. ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నారు. మా భూములు మమ్మల్ని వాడుకోమని కోర్టు ఆదేశాలు ఉన్నా పోలీసులు అడ్డుకుంటున్నారు. పోలీసులు పట్టించుకోవడం లేదు, పోలీసులు ప్రభుత్వ ఒత్తిడిలో ఉన్నారని అయన ఆరో?పించారు.

## తిరుమల భూములను చౌకగా అప్పగిస్తున్నారు

తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రం చెంత వేల కోట్ల విలువైన భూములను కారుచౌకగా ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నారంటూ మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేశారు. దాదాపు వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే 22 ఎకరాల భూమిని, కేవలం 94 కోట్లకే ధారాదత్తం చేయడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన మండిపడ్డారు. బెంగళూరుకు చెందిన దివ్యశ్రీ, హైదరాబాద్కు చెందిన సైబర్ సిటీ డెవలపర్స్ సంస్థలు లోకేష్కు బినామీలా అని భూమన ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా పీపీపీ పద్ధతిలో ఇవ్వాల్సిన టూరిజం స్థలాలను, ఏకంగా ఫ్రీ హోల్డ్ కింద రియల్ ఎస్టేట్ సంస్థలకు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని నిలదీశారు. తిరుచానూరు అమ్మవారి ఆలయ సమీపంలో వెల్నెస్ సెంటర్లు, ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణం స్థానిక ఆధ్యాత్మికతను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు తన పదవిని వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల కోసం దర్శనాలను ఎరగా వేస్తున్నారని భూమన తీవ్ర ఆరోపణలు చేశారు.

# అంతిమ దశకు చేరుకున్న అపరేషన్ కగార్

హైదరాబాద్ ఆపరేషన్ కగార్ అనేది ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, ఒరిస్సా వంటి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మావోయిస్టులను ఎరివేసేందుకు భారత భద్రత దళాలు చేపట్టి అత్యంత వ్యతిరేక ఆపరేషన్ మంగళవారానికి మావోయిస్టు పార్టీ నిర్వీర్యం చేయాలనే సంకల్పానికి పూనుకుంది.

మావోయిస్టు అగ్రనాయకత్వాన్ని అంతమొందించడం, వారి హింసాత్మక సిద్ధాంతాన్ని చిన్నభిన్నం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ ఆరంభమైంది.

ఛత్తీస్ ఘడ్ లో బస్తర్ ప్రాంతం తెలంగాణ సరిహద్దుల్లోని దండకారణంలో పది, 15,000 మందికి పైగా సిఆర్పి, బిఎస్ఎఫ్ ఐటిబిపి బలగాలను రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కుంబింగ్ నిర్వహించారు. ఈ కుంబింగ్ లో ఎదురు కాల్పులు జరగగా ఇటు పలువురు మావోయిస్టు, పోలీసులు మరణించడం జరిగింది. 2025 లో ప్రారంభమైన కగార్ మార్చి 31 2026 నాటికి ముగుస్తారు.ఇప్పటికే 140 మందికి పైగా మావోయిస్టు మృతి చెందారు. దేవ్ జీ, మల్ల రాజిరెడ్డి, వంటి అగ్రనేతలు లొంగిపోవడం, ఎన్కౌంటర్లో మరణించడం వంటివి ఈ ఆపరేషన్ లోని ప్రధాన విజయాలు.అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికాలను ఉపయోగిస్తూ అటవీ ప్రాంతాల్లో మందు పాత్రను నిర్వీర్యం చేస్తూ మావోయిస్టు కదలికను పూర్తిగా అడ్డుకోవడం జరిగింది.

ఈ ఆపరేషన్లు చతిస్గడ్ ప్రాంతాలైన కర్రెగుటల్లో మావోయిస్టులు కంచుకోటలోకీ చొరబడి దెబ్బతీసి వారి వ్యవస్థను ముగించే దిశగా కీలక పాత్ర మూడు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం చేపట్టింది.కర్రెగుట్ట ప్రాంతాలను ముట్టడించిన పోలీసు బలగాలు వారి స్థావరాలను సైతం ధ్వంసం చేశారు. దీంతో కొందరు ఎదురు కాల్పుల్లో మృత్యువాత పడగా మరికొందరు తలదాచుకునేందుకు స్థావరాలు లేక లొంగిపోయ్యారు.

ఇప్పటికే ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ రామ్నాథ్ కేకన్ ఎదుట దళకమాండర్లు, సభ్యులు వందల సంఖ్యలో ఆయుధాల తో పాటు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. మరి కొంతమంది అగ్ర నేతలు ఆయుధాలతో ప్రభుత్వానికి లొంగిపోయారు. రేపటితో ముగియనున్న ఆపరేషన్ కగార్ ఆఖరి తేదీని కేంద్రం ప్రభుత్వం విజయం సాధించినట్టే భావించవచ్చు. ఇంకా కొంతమంది ప్రాణభీతితో అక్కడక్కడ అటవీ ప్రాంతాలలోని గొంతుకోయగూడాలలో తలదాచుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. మేరకు. పోలీసు బలగాలు వారిని కూడా ఎరివేసే పనిలో ఉన్నట్లు సమాచారం. మొత్తానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మావోయిస్టులపై బలమైన వేటుగా పడి అంతముందే దశకు చేరినట్లే అనుకోవచ్చు.

చతిస్గడ్ రాష్ట్రానికి ఆనుకొని ఉన్న వెంకటాపురం వాజేడు అడవులలో రైతులు వంట చెరుకు కోసం వెళ్ళిన క్రమంలో పోలీసుల అంతమొందించడానికి అమర్చిన క్లోమోర్ మైన్స్ ఐడిలు పేలి సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి ఈ యుద్ధం ఇంకా ఎన్ని నాలుగు అని ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందిన పరిస్థితి అయితే నెలకొంది.

కేంద్రం ఆదేశాలతో తెలంగాణ చతిస్గడ్ ఒరిస్సా పోలీసుల సంయుక్త దాడులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి రేపటితో మూగియానున్న ఈ దాడుల్లో ఇంకా ఎంతమందిని అదుపులోకి తీసుకొని ఉన్నారో వేచి చూడాలి...

## భూబాధితులకు అండగా బీఆర్ఎస్ కేటీఆర్



హైదరాబాద్ వట్టినాగులపల్లి భూ ఆక్రమణలపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల మీడియా సమావేశం నిర్వహించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు పొంగులేటి హర్షా రెడ్డి వట్టినాగులపల్లిలో చేస్తున్న భూ కబ్జాలపై, భూ నిర్వాసితులకు అండగా నిలిచిన భారత రాష్ట్ర సమితి (ఃఖీూ) ఎమ్మెల్యేల బృందం బాధితులు సతీష్ షా కుటుంబంతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించింది.

కేటీఆర్ మాట్లాడుతూ 1960 నుంచే ఇక్కడ సతీష్ షా కుటుంబానికి భూమి ఉంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా వారి పేరుమీదనే భూమి ఉంది. గత 60 సంవత్సరాలుగా ఈ భూమిలో వారు నివసిస్తున్నారు. వట్టినాగులపల్లి గ్రామం అభివృద్ధి చెందిన తర్వాత ఇక్కడ భూముల విలువలు భారీగా పెరిగాయి. సతీష్ షా కుటుంబానికి చెందిన ఈ భూమి సుమారు ?1400 కోట్ల విలువ కలిగి ఉండగా, దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నుపడింది. మంత్రి పొంగులేటి, ఆయన కుమారుడు హర్షా రెడ్డి కలిసి స్వయంగా సతీష్ షా ఇంటికి వెళ్లి, భూమిని డెవలప్మెంట్కు ఇవ్వకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని బెదిరించారని అన్నారు.

అయితే సతీష్ షా కుటుంబం భూమిని డెవలప్మెంట్కు ఇవ్వడానికి గానీ, అమ్మడానికి గానీ సిద్ధంగా లేమని స్పష్టంగా తెలిపింది.దీనికి తరువాత మంత్రి పొంగులేటి అరాచకాలకు తెరలేపారు. తన రెవెన్యూ శాఖలోని శ్రీనివాసులు అనే అధికారి ద్వారా, ?100 కోట్ల లంచం కేసులో పట్టుబడిన ఏడీ (ంఆ) తో దొంగ సర్వే చేయించి బాధితులను తీవ్రంగా వేధింపులకు గురిచేశారు. భూమిని ఇవ్వకపోతే, రెవెన్యూ సర్వే పేరుతో 27 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని బెదిరించారు. దీనికీ లొంగకపోవడంతో హర్షా రెడ్డి, ఆయనకు చెందిన రాఘవ కన్స్ట్రక్షన్స్ గుండాలతో కలిసి, నంబర్ ప్లేట్లు లేని జేసీబీలతో వచ్చి బాధితులు నిర్మించుకున్న గోశాలను కూల్చివేశారని అన్నారు.

దాదాపు కిలోమీటర్ మేర ఉన్న కాంపౌండ్ వాల్ను కూడా ధ్వంసం చేసి, బాధితులను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటన విషయం తెలుసుకుని అక్కడికి వచ్చిన సతీష్ షా, పల్లవి షా కుటుంబ సభ్యులను అక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించి, రాత్రంతా నిలబెట్టారు. ఈ ఘటనపై పోలీసులు వద్ద ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రపతి పతకం అందుకున్న నిజాయితీ గల పోలీస్ అధికారి హబీబుల్లాను బదిలీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి మధ్య ఉన్న వ్యాపార అనుబంధాన్ని అడ్డుపెట్టుకుని ఈ దురాగతాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్లో ఉన్న 20 లక్షల ఎకరాల భూమిని కోటి ఎకరాలకు పెంచి, నిషిద్ధ జాబితా పేరుతో ప్రజలను బెదిరిస్తూ 50 శాతం భూమి వాటా డిమాండ్ చేస్తోందని అన్నారు.

ఇలాంటి అన్యాయాలకు గురైన బాధితులు ఎవరైనా ఉంటే తెలంగాణ భవన్కు వచ్చి వివరాలు ఇవ్వాలని, వారికి పార్టీ పరంగా మరియు న్యాయపరంగా అండగా ఉంటామని తెలిపారు.



## కలసిపాడు మండలంకు నూతన ఎమ్మార్వో

పోరుమామిళ్ల ( కలసపాడు ) కడప జిల్లా లోని కలసపాడు మండలానికి ఎమ్మార్వోను కలెక్టర్ గారు నియమించడం అయినది ఈరోజు నూతన ఎమ్మార్వో గా రవీంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టినారు. నూతన ఎమ్మార్వో గారు ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానముగా పనిచేసే పేదలకు మంచిగా సేవ చేస్తారని మండల ప్రజలు మరియు నాయకులు ఆశిస్తున్నారు

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.
## ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపండి.



పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి :30 ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి లో నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీల ద్వారా అధికారులకు అందిన వెంటనే తక్షణం వాటికి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజవర్గ అధికారులకు సూచించారు. అర్జీలు ఇచ్చిన వాటిని గాలికి పడేయకుండా సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని తక్షణం పరిష్కారం చూపాలని లేనిపక్షంలో అలాంటి అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా స్థానిక పంచాయతీ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి పరిష్కారం చూపాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. త్రాగునీటి కి ఇబ్బంది లేకుండా గ్రామాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న కొడాలి నాని, పన్నీరు సెల్వం

తిరుమల శ్రీవారిని మాజీ మంత్రి కొడాలి నాని,తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీరు సెల్వం వేరువేరుగా దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శనమనంతరం ప్రముఖులకు రంగనాయక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు తీర్థప్రదాయాలను అందజేశారు

## మోకిలా లో భారీగా డ్రగ్స్ పట్టివేత

రంగారెడ్డి మోకిలా లో 40 గ్రాముల కొకైన్ ను ఫ్యూచర్ సిటీ పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్స్ విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితుడు రైల్వే శాఖ లో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. బెంగళూరు , గోవా నుండి డ్రగ్స్ హైదరాబాద్ కు స్మగ్లింగ్ చేస్తున్నాడు. కారులో డ్రగ్స్ తెచ్చి హైదరాబాదులో విక్రయిస్తున్నాడు. అతని వద్ద 40 గ్రాముల కొకైన్ సీజ్. చేసారు. ఘటనలో గూగుల్ లో పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ తో పాటు మరో వ్యాపారవేత్త అరెస్ట్ అయ్యారు. వారి వద్ద నుండి రెండు కార్లు సీజ్ చేసారు.



ప్రతి పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు చరణానంద దత్త ఎడ్ల దాసయోగి గారి ప్రియ శిషులు, భక్తులు నిర్వహించే పాదుక పూజ ఈ పౌర్ణమి తేదీ 02-04-2026 నాడు ఉట్కూర్ దగ్గర శ్రీలింగాపురంలోని శ్రీ దత్తాత్రిలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ అచలగురు మందిరంలో నిర్వహించడం జరుగుతుంది. కావున గరు భక్తులు, భక్తులు శ్రీ గురు చరణానంద దత్త ఎడ్ల దాసయోగి గారి పాదుక పూజ పూజ కార్యక్రమంలో పాల్గొని గురువు గారి కృప పాత్రులు కాగలరని మనవి. ఆహ్వానించు వారు -శ్రీ గురు దర్శనానంద విజయార్యులు దంపతులు, గురువుగారి కుటుంబ సభ్యులు మరియు భక్తులు, గ్రామ ప్రజలు.ఉట్కూరు మండలం, నారాయణపేట జిల్లా.అవశ్రీశ్రీ 7981622474, 9440933296

## ఆ క్షణం చనిపోవాలనుకున్న: నటి హేమ?

### డ్రగ్స్ కేసులో తీవ్రంగా మానసికంగా క్రుంగిపోయాను
### ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ నటి హేమతో "మీట్ ది ప్రెస్"

తెలుగు సినిమా ఇండస్ట్రీలో నటి హేమ కు ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు. క్యారెక్టర్ ఆర్టిస్ట్గా, కమెడియన్గా ఎన్నో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించిన ఆమె, తన సహజమైన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అదే సమయంలో నేరుగా, బహిరంగంగా తన అభిప్రాయాలను చెప్పే స్వభావం వల్ల కూడా తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. టాలీవుడ్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్గా, కమెడియన్గా దశాబ్దాల పాటు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి హేమ ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ నటి హేమతో నిర్వహించిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమం హైదరాబాద్లోని తెలుగు ఫిలిం ఛాంబర్లో సోమవారంనాడు జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఇటీవల తనపై నమోదైన డ్రగ్స్ కేసు, దాని వల్ల తన కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులు, మీడియా పాత్ర వంటి అంశాలపై భావోద్వేగంగా స్పందించారు. తెలుగు ఫిలిం ఛాంబర్ లో ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో నటి హేమ మాట్లాడుతూ.... డ్రగ్స్ కేసులో తనపై వచ్చిన ఆరోపణలు తనను తీవ్రంగా మానసికంగా కలచివేశాయని చెప్పారు. "ఆ సమయంలో నేను చచ్చిపోవాలనిపించింది. అంతగా మానసికంగా కుంగిపోయాను" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని, అందుకే చివరకు నిర్దోషిగా బయటకు వచ్చానని స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యవహారంలో కొందరు మీడియా సంస్థలు తనపై నిరాధార ఆరోపణలు చేస్తూ బురదజల్లాయని ఆమె ఆరోపించారు. ఆ వార్తల కారణంగా తన వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులు కూడా తీవ్రంగా బాధపడ్డారని చెప్పారు. "నా కుటుంబం చాలా సఫర్ అయింది. మాకు ఇది చాలా కఠినమైన కాలం" అని ఆమె పేర్కొన్నారు. అయితే మొత్తం మీడియాను ఒకే తాటిపై వేయలేమని, నిజాయితీగా వ్యవహరించే మీడియా సంస్థలు తనకు మద్దతుగా నిలుస్తాయని తాను నమ్ముతున్నానని హేమ తెలిపారు. భవిష్యత్తులో కూడా మీడియా తనకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష



రాయచోటి, మార్చి 30: రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాని కార్యదర్శిగా రెడ్డి భాష ఎన్నికయ్యారు సోమవారం జరిగిన బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్నికలలో× 110 ఓట్లకు 74 ఓట్లు రెడ్డి భాష సాధించారు.రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలం లోని రౌతు గుంట గ్రామానికి చెందిన రెడ్డి భాష నిజాయితీ నిబద్ధతతోనే 40 ఓట్ల మెజారిటీ సాధించారని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. 2026 2026-27 సంవత్సరానికి గాను జరిగిన న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా తన ప్రత్యర్థి పై 40 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన పి. రెడ్డి భాషాను రాయచోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. రాయచోటి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని న్యాయవాదులు అందరి తరపున ప్రధాన కార్యదర్శి పి. రెడ్డి భాష ను ఘనంగా సన్మానించారు. గత 15 సంవత్సరాలుగా రాయచోటి బార్ అసోసియేషన్ ఆదాయ వ్యయాల రికార్డులను కచ్చితంగా వ్రాసిన చరిత్ర ఒక రెడ్డి భాషా కే దక్కుతుందని ఆయన అన్నారు. అందుకే న్యాయవాదులు అందరూ కూడా అతనిపై నమ్మకం ఉంచి రెండవ సారి కూడా ప్రధాన కార్యదర్శిగా 40 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి వి.సిద్దయ్య, ట్రెజరర్ కృష్ణమ , లైబ్రరీ సెక్రటరీ మహబూబ్జాన్ స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ టీవీ రమణ , న్యాయవాదులు శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్ రాజు ఆనంద్ కుమార్, టి ఈశ్వర్ హుమయున్ భాష, దేవేందర్ రెడ్డి ధనుంజయ్ కుమార్ ఉదయగిరి రామాంజులు వీరభద్రయ్య,ఎం రవిశంకర్ నిరంజన్, టీవీ రమణ, సుబ్బరాయుడు హరీష్, మల్లికార్జున నాగేంద్ర, ఇర్షాద్, రామచంద్ర, శివకుమార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఇంటి కలను నిజం చేస్తాం.



పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.ట్టపర్తిలో గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.పుట్టపర్తి :30 పేదవాడి ఇంటికలను నిజం చేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ మూడో వార్డులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రూ.2.5 లక్షలతో యశోద ,వెంకటేష్ ,నాగమ్మ , వెంకట రాముడు నిర్మించిన గృహాలను పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు, పూలు ,పండ్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీ పట్టణ గృహ నిర్మాణానికి రూ.4 కోట్లతో 161 మందికి ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఇందులో నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 2లక్షల 50 వేల 893 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లో మంజూరు చేసినట్లు తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటికలను నిజం చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి గృహాలు మంజూరు చేయలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఒక ఇల్లు కూడా నిర్మించలేదని ప్రభుత్వ నిధులు మాత్రం ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో ఎవరికి తెలియడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇళ్లు లేని పేదలందరికీ ఇంటి కలను నిజం చేసి తీరుతామని పేర్కొన్నారు.

## నీటిలో మునిగి ఇద్దరు మృతి

అనకాపల్లి మునగపాక మండలం ఉమ్మలాడ బ్రిడ్జి సమీపంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. స్నానానికి వెళ్లిన ఇద్దరు యువకులు... ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికులను తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. మృతులు అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ సాయి నగర్ ముత్రాసు కాలనీకి చెందిన చింతా రోహిణి కుమార్, వయస్సు 26 సంవత్సరాలు, మరియు తాడి హర్ష వర్ధన్, వయస్సు 24 సంవత్సరాలు గా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్విమ్మర్ల సహాయంతో మృతదేహాలను వెలికితీసి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.చెన్నూర్ పట్టణానికి చెందిన దాసరి ప్రవీణ్ కుమార్, దాసరి రమేష్ లు తమ తాతల నుండి వస్తున్న పట్టా భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని,ఈ పొరపాటును సవరించి తనకు పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు.కిష్టంపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో నిజామాబాద్ నుండి జగదల్పూర్ జాతీయ రహదారి 63 లోని కిష్టంపేట, భీమారం మధ్యలో ఉన్న జోడు వాగులపై నూతన వంతెన నిర్మించాలని కోరారు.బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తనకు గిఫ్ట్ దస్తావేజు,న్యాయస్థానం డిక్రీ ద్వారా సంక్రమించిన భూమి పట్టాను కొందరు అక్రమంగా రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణం అశోక్ రోడ్డు కు చెందిన పాలకుర్తి రమాదేవి తన భర్త పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.వేమనపల్లి మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ తలండి స్వరూపారాణి తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన భీమనపల్లి రామచంద్రం తనకు చెన్నూర్ మండలం బాబురావుపేట గ్రామ శివారులో గల భూమి ఆన్ లైన్ భూభారతి నందు అసైన్డ్ భూమిగా చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం,అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు
# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** ప్రజల సంక్షేమం,అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ.డాక్టర్ శ్రీధర్,ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్ లతో కలిసి ఆసుపత్రిలోని వార్డులు, డయాలసిస్ సెంటర్, ప్రహరీ గోడ, మరమ్మత్తుల నిర్మాణ పనులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు దాదాపు 1 వెయ్యి మంది ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు వైద్య సేవల నిమిత్తం వస్తుంటారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని,వైద్య పరికరాలు, సదుపాయాలు కల్పించి త్వరలోనే ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎక్స్ రే ద్వారా ప్రతి రోజు దాదాపు 200 మంది సేవలు పొందుతున్నారని, ప్రజలకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందించడం జరిగిందని తెలిపారు. 1 సంవత్సరం పాటు ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించేందుకు, అవసరమైన మందులు, శస్త్రచికిత్స సేవలు,నాణ్యమైన ఆహారం అందించే దిశగా కార్యచరణ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో అధిక సంఖ్యలో ప్రసవాలు జరగడం సంతోషంగా ఉందని, వర్షాకాలంలో గర్భిణులకు ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.తదనంతరం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్ లతో కలిసి ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం, హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణుల వైద్య ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా వివరించాలని తెలిపారు. మహిళల సంబంధిత వ్యాధులు, మహిళా సంఘాలకు అన్ని రకాల వైద్య పరీక్షలు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా చేయించడం జరుగుతుందని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్,ఇతర క్యాన్సర్లు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా వ్యాధినిరోధక శక్తి పెంపొందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు భాగస్వామ్యం చేస్తూ తమ ఆడపిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో అసంక్రమణ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, చికిత్సలు అందించడం, అవగాహన కలిగించడమే కాకుండా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలకుండా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి.బి.ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించడంతోపాటు క్షయ వ్యాధి నియంత్రణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుబాటులో ఉన్న పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాలలో సైతం అనుమానిత వ్యక్తులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించి వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్యుల సూచన మేరకు క్షయ వ్యాధిగ్రస్తులు వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు మందులను వినియోగించాలని తెలిపారు.రక్తపోటు, మధుమేహం,క్యాన్సర్ వంటి వ్యాధులతో పాటు పోలియో, ఇతర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యాధులను గుర్తించి, సరైన చికిత్స అందించడం కొరకు ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,ఉపాధ్యాయులు, వైద్యాధికారి డా స్నేహిత, సి హెచ్ ఓ లు వెంకటేశ్వర్లు, నామ్ దేవ్, దీక్షిత రాణి,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికలు పూర్తి
## జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం (జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వెనుక,బస్టాండ్ సమీపంలో) లో నిర్వహించగా, ఆన్ లైన్ లో ముందస్తుగా నమోదు చేసుకున్న అర్హులైన విద్యార్థులు పాల్గొన్నారని, ఎంపికలలో భాగంగా అభ్యర్థులకు శారీరక కొలతలు (ఎత్తు,బరువు), మోటార్ నైపుణ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్,6 10 మీటర్ల షటిల్ రన్,వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,1 కిలో మెడిసిన్ బాల్ పుట్,800 మీటర్ల పరుగుతో పాటు వైద్య పరీక్షలు (ఏజ్ వెరిఫికేషన్) నిర్వహించడం జరిగిందని తెలిపారు.పరీక్షలు పూర్తి పారదర్శకంగా,నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

## బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు
## కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా వారికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సురేఖమ్మ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్ లు వరలక్ష్మి-యువరాజ్ తూముల నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,నివాళులర్పించి, ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధిమార్చి 30** ఏటూర్ నాగారం  మంత్రి సీతక్క ఆదేశాల మేరకుమండలం, శంకరాజుపల్లి గ్రామానికి చెందిన లెంకల చంద్రయ్య గారు ఇటీవల మృతి చెందగా,ఈ రోజున మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,మండల కాంగ్రెస్ నాయకుల సహకారంతో 50 కేజీల రైస్ మరియు 3000/-ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు....బి× ఈ కార్యక్రమంలో ఖీంం డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్,సర్పంచ్ గద్దల నవీన్,కావిరి అర్జున్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, జాడి సత్యనారాయణ, తాటి నీలాద్రి, కొండగొర్ల నర్సింహులు,కొండగొర్ల రాజేష్,సోదారి కుమార్, సప్పిడి రాంబాబు,అల్లంల చంటి,పొలం సురేష్,తదితరులు పాల్గొన్నారు...

## మర్పల్లి తై బజార్ సర్పంచ్ ఆధ్వర్యంలో వేలంపాట ,తై బజార్ కైవసం చేసుకున్న కర్నే పెంటయ్య





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి తైబజార్ గ్రామ సర్పంచ్ మదుగు రమేశ్వర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరిగింది. వేలంపాటలో కొంతమంది సభ్యులు పాల్గొన్నారు వేలంపాటలో పోటాపోటీగా పాల్గొని సామరస్యంగా అత్యధికంగా వేలంపాట వాడి ఆరు లక్షల 77 వేలకు కర్నే పెంటయ్య కైవసం చేసుకున్నట్టు తెలిపారు టై బజార్ సంవత్సరము కాలపరిమితి కాల పరిమితిలో ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా సామరస్యంగా వారికి ఇచ్చిన కాలపరిమితిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సెక్రెటరీ లక్ష్మీకాంత్ గ్రామ సర్పంచ్ మధు రామేశ్వర్ పెద్దలు సీనియర్ నాయకులు యువ నాయకులు పాలకవర్గ సభ్యులు అందరి సమక్షంలో టై బజార్ వేలంపాట నిర్వహించి టై బజార్ కైవసం చేసుకున్న కర్నే పెంటయ్యను గ్రామ సర్పంచ్ మధు గు రామేశ్వర్ ఆధ్వర్యంలో పెంటయ్యను సన్మానం చేయడం జరిగింది అని తెలిపారు

## గ్రామపంచాయతీపెండింగ్ బిల్లులు అడిగిన మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసు అధికారులు




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి30(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన పనులకు బిల్లులు విడుదల చేయాలనీ మాజి సర్పంచ్‌లు డిమాండ్ చేశారు ఇప్పటికీ తమకు రావాల్సిన బిల్లులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చలో అసెంబ్లీ చేస్తారానే ముందస్తు సమాచారం తో ఉదయం సుమారు 6 గంటల సమయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజి సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మర్పల్లి మండల మాజి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పడమటి శ్రీనివాస్ మాజి సర్పంచ్‌ల ఇందిర అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించామని . అప్పటి అధికారులు ఒత్తిడి చేసి పనులు చేయించుకుని, ఇప్పుడు బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, బిల్లులు రాకపోవడంతో అనేక మంది మాజి సర్పంచ్‌లు అప్పులపాలు అయ్యారు. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు కుటుంబాలు తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఉన్నాయి. లక్షలాది రూపాయల అప్పులు చేస్తున్న ప్రభుత్వం, మాజి సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఎందుకు విడుదల చేయడం లేదు అనేది అర్థం కావడం లేదు అని ప్రశ్నించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి మాజి సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేదంటే భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అరెస్ట్ అయినా వారిలో మాజి సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు పడమటి శ్రీనివాస్, పట్లూరు మాజి సర్పంచ్ ఇందిర అశోక్, బుచ్చనపల్లి మాజి సర్పంచ్, మధుకర్, పెద్దాపూర్ మాజి సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని ఆవేదన వ్యక్తపరిచినట్లు తెలిపారు

## డైమండ్స్ ప్రీమియం స్టోర్ ప్రారంభోత్సవంలో శ్రియా శరణ్ గోల్డ్ సందడి

హైదరాబాద్ మహిళల సౌంద ర్యానికి బంగారు ఆభరణాలు మరింత అందాన్ని అందిస్తాయని.. ఇది గ్లామ రోకే పరిమితం కాదని, మహిళ ఆత్మ విశ్వాసాన్ని సైతం పెంపొందిస్తాయని ప్రముఖ సినీ తార శ్రియా శరణ్ అన్నారు. చాలా కాలం తర్వాత శ్రియా శరణ్ సిటీలో తళుక్కున మెరిశారు. జూబ్లీహిల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్కేటీ గోల్డ్- డైమండ్స్ ప్రీమియం ఫ్లాగేప్ స్టోర్ ను ఆమె ప్రారంభించారు. తనకు ఆధునిక డిజైన్ ఆభరణాల కన్నా ట్రెడిషనల్ ఆర్నమెంట్స్ ఇష్టమని శ్రియా తెలి పారు. ముఖ్యంగా టెంపుల్ జ్యువెలరీ, పీకాక్ వంటి పక్షుల ఆకారంలో తయారు చేసిన ఆభరణాలు ఇష్టమని చెప్పారు. సూక్ష్మ నైపుణ్యాలతో, డిజైన్ ఎలిగెన్స్ తో తయారు చేసిన ఆభరణాలు తమ ప్రత్యేకత అని బ్రాండ్ డైరెక్టర్లు దోసపాటి కార్తిక్, పోలిసెట్టి ప్రసాద్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ములుగు  వెంకటాపురం మండలంలో పాలెం గ్రామ శివారులో ద్విచక వాహనాన్ని ఇసుక లారీ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుఏ. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తులు కంతి అశోక్ మంగ వాయి గ్రామం, చంటి ముకునూరు పాలెం గ్రామానికి చెందినవారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి. గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 30** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్  దివాకర టి.ఎస్. ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు.  నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్  శాఖ అధికారులు,  తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలి మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 (ప్రజాబలం)** ఖమ్మం ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవలజరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల లో గెలిచిన యాదవ కురుమ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు మరియు మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిల్లర్లు మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిననవీన్ యాదవ్ కు జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు సోమవారం నాడు కూసుమంచి లో సర్పంచుల ఉప సర్పంచుల మరియు జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.



గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ మెండే వెంకటేష్  చేగొమ్మ- బత్తుల వీర స్వామి, తురకగూడెం -బుర్ర కృష్ణ, మల్లేపల్లి -తెల్ల మేకల కనకయ్య, నరసింహుల గూడెం- కలికిని లింగయ్య,, కొత్తూరు లోడిగ నీలకంఠం, నేలపట్ల నూకల శోభన్ బాబు, లోడిగ వెంకటరమణ, కౌన్సిలర్లు బోయిన కుమారి, బుర్ర మహేష్, సాయి, లింగంపల్లి గౌరుమాళ్ళ,మలాది మల్లయ్య ఏర్పుల శ్రీనివాసరావు, వీరభద్రం తీగల నాగరాజు, శివ, చెన్ను రవి చిన్న యాదగిరి ఆడెపు ఉపేందర్, గడ్డం గంగయ్య బాలిని శ్రీశైలం, మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



**మేడ్చల్  మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 30:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (143) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్  తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా  వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల  వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మాలతి,  వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల పిల్లలను పనిలో పెట్టుకుంటే శిక్షకు బాధ్యులవుతారు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 30** కన్నాయిగూడెం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (ఆఅఖజ), చైల్డ్ హెల్ప్ లైన్ (అఊఒ) మరియు ఉమెన్ హబ్ (చినీఎవని ఊబీఎ) సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఈ రోజు కన్నయ్యగూడెం, ఏటూరునాగారం మరియు మంగపేట మండలాలలో విస్తృతంగా పర్యటించాయి. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను నిరోధించేందుకు మరియు బాలల హక్కులను పరిరక్షించేందుకు సంబంధిత చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారంగా మిషన్ శక్తి ,మిషన్ వాత్సల్య సిబ్బంది ఈ రోజు విస్తృతంగా వ్యవసాయ క్షేత్రాలలో తనికిలలో బాగంగా , రైతులకు నోటీసులు జారీ చేస్తూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదని, అలాగే 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలను ప్రమాదకరమైన పనుల్లో నియమించరాదని తెలియజేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా సుమారు 100 మంది రైతులకు నోటీసులు అందజేయబడినాయి మరియు బాలల హక్కులపై అవగాహన కల్పించడం జరిగినది . బాల కార్మిక వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పిల్లలను విద్యలో కొనసాగించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బృందాలు గ్రామాలలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, బాలల భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాయి. జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ.



# ఖమ్మంలో జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా



**ఖమ్మం ప్రతినిధి మార్చి 30 (ప్రజాబలం)** ఖమ్మం విద్యుత్ శాఖలో ఇంకా సగానికి పైగా కార్మికులు అతి తక్కువ వేతనంలో పనిచేస్తున్నారని మీరు రకరకాల పేర్లతో పిలవబడుతున్నారని ఆర్టిజన్ల అన్ మేన్,మీటర్ రీడర్లు బిల్ కలెక్టర్లు ఎస్ పి ఎం, డ్రైవర్లు వాచ్మెన్లు స్టోర్ హమాలీలు గా రకాల పేర్లతో పిలవబడే వాళ్ళు ఆర్టిజన్లు పీసు రేటు కార్మికులుగా ఉన్నారని వీరికి కొంతమందికి కనీస వేతనాలు లేని పరిస్థితి ఉందని కొంతమందిని సంస్థలో విలీనం చేసుకున్నా వీళ్ళని రెండు రకాల ఉద్యోగులుగా వారిని గుర్తించారని ,మీరు గత 15, 20 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్నారని కావున వీళ్ళని పెర్మనెంట్ (కన్వర్షన్ ) చేసి పెర్మనెంట్ కార్మికులతో పాటుగా హక్కులు ఇవ్వాలని ,ఈరోజు పెద్ద ఎత్తున ఖమ్మం లో డివిజన్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించినారు కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో కార్యక్రమాలు పాల్గొన్నారు పాల్గొన్న నాయకులు ప్రసంగించి వీరికి మద్దతు తెలిపిన విద్యుత్ శాఖ రేడి యూనియన్ నాయకులు 1104 టీ శేషగిరి రావు 327 నాయకులు ఎం సత్యనారాయణ రెడ్డి టి ఆర్ వి కె ఎస్ .నాయకులు యు శ్రీనివాసరావు సిఐటియు నాయకులు ఎం ప్రసాద్ కామినేని నాగేశ్వరరావు ఆర్టిజన్ జేఏసీ నాయకులు గంట శ్రీనివాసరావు వల్లాల యుగంధర్ అన్వర్ రామకృష్ణ రెడ్డి మీటర్ రీడింగ్ నాయకులు వీరయ్య అన్ మేన్ నాయకులు నందిపాటి వెంకన్న రవి తదితరులు ఉన్నారు

# జిల్లా వ్యాప్తంగా బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 30:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్, హాస్టల్స్, స్కూల్స్ లోని 14 బినీ 15 సంవత్సరాల వయసు గల బాలికలకు అందరికి HPV వ్యాక్సినేషన్ ను అందించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. సోమవారం కీసర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నివారణకై బాలికలకు HPV వ్యాక్సినేషన్ అందించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ ఎంత డోసు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు కలెక్టర్ HPV వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ అందజేసారు. జిల్లాలోని బిసి, ఎస్సీ, మైనారిటి రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూల్స్ లలోని బాలికలకు కూడా HPV వ్యాక్సినేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారికి సూచించారు. దీనికి సంబంధించి DMHO గారు సంబంధిత శాఖల సమన్వయంతో పిల్లలందరిని మొబిలైజ్ చేసుకొని వ్యాక్సిన్ అందించేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా 24/7 PHCs ఏవైతే ఉన్నాయో అన్నింటిలో కూడా ఈ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పిస్తూ, అందించే కార్యక్రమాన్నిచేపట్టాలన్నారు. ఇంకెక్కడైనా వేరే చోట్ల ఉంటూ పని చేస్తున్న వారిని, ఇంకేదైనా ఇబ్బందుల్లో ఉన్న వారిని గుర్తించి వారందరినీ కూడా మొబిలైజ్ చేసి వారికి కూడా వ్యాక్సినేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా గ్రామాలలో కూడా తల్లిదండ్రులకు, బాలికలకు స్వచ్ఛందంగా వచ్చి వ్యాక్సిన్ తీసుకునేలా ఊఖఎ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పిహెచ్ సి సెంటర్ ను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులకు మంజూరు చేయడం జరిగిందని అందులో ఏమేమి పనులు చేయిస్తారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. అదనంగా నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మందుల గదిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ పరిశీలించి మందులు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర్ ఆర్డిఓ రాజేష్, జిల్లా డిఎంఅండ్ హెచ్ఓ ఉమాగౌరి, డిప్యూటి డిఎంహెచ్ఓ సత్యవతి, కౌషిక్ పిఓ, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ మంజుల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్వేషపూరిత పోస్టులు పెడితే 7ఏళ్ల వరకు జైలు శిక్ష



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధిమార్చి30 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక బిల్లును ప్రవేశపెట్టారు. ఇకపై సోషల్ మీడియా వేదికలపై కులమతాలను నిందిస్తూ, మనోభావాలను దెబ్బతీసేలా ప్రసంగాలు, రాతల ద్వారా జరిగే విధ్వంసాలను అరికట్టేందుకు బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. నిందితులకు కఠినశిక్షలు విధించేలా, బాధితులకు న్యాయం జరిగేలా బిల్లు ఉంటుందన్నారు. నేరస్థులకు 1- 7 ఏళ్లు జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలిడైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా జనగణన అధికారులతో జనగణన,ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ,ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాట్లాడుతూ...జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని,ప్రక్రియ నిర్వహణ,సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని,మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్(మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు/750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని,ఎన్యుమరేటర్ బ్లాక్/హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు,సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారుగా 1 వేయి 899 మంది(10 శాతం అదనం తో కూడిన) ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి,జిల్లా జనగణన అధికారి పాపయ్య,ఉపగణాంక అధికారి,అదనపు జనగణన అధికారి రాజేందర్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల శుభ్రత-ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 30 :** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల నగర పాలక సంస్థ మేయర్ దర్శి మధుకర్ ఆధ్వర్యంలో చేపట్టిన మంచిర్యాల శుభ్రత-ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత అనే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు స్థానిక 24 వ డివిజన్ లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్శి మధుకర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్ పర్యవేక్షించారు. స్థానికులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకొని సిబ్బందికి తగిన సూచనలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు 24 వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు స్వప్న తిరుపతి మున్సిపల్ డివిజన్ అధికారి, సిబ్బంది,స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com